వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 78 విశాఖపట్నం, 30 డిసెంబరు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

సాంకేతిక ప్రయోజనాలు మారుమూల ప్రాంతాలకు, నిరుపేదలకు చేరాలి: రాష్ట్రపతి

విజయవాడ, (పీజబీ): సాంకేతికత ప్రయోజనాలు మారుమూల ప్రాంతా లకు మరియు పేదలలోని నిరుపేదల కు చేరాలి దీనిని సామాజిక న్యాయ సాధనంగా ఉపయోగించుకోవాలని భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము అన్నారు. ద్రౌపది ముర్ము గురువారం హైదరాబాద్‌లోని జి. నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్ విద్యార్థులు మరియు అధ్యాపకులను ఉద్దేశించి, బిఎమ్ మలానీ నర్సింగ్ కళాశాల మరియు మహిళా దక్షతా సమితికి చెందిన సుమ న్ జూనియర్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

కంప్యూటర్లు, వైద్య పరికరాలు, ఇంటర్నెట్, స్మార్ట్ పరికరాలు డిజిటల్ చెల్లింపు వ్యవస్థలతో సహా సాంకేతిక పురోగతిలో ఇంజనీరింగ్ రంగం పెద్ద పాత్ర పోషించిందని రాష్ట్రపతి అన్నారు. ఊహాతీతమైన మరియు గతంలో లేని సమస్యలకు సత్వర మరియు సుస్థిర మైన పరిష్కారాలు అవసరమయ్యే నేటి ప్రపంచంలో ఒక వృత్తిగా ఇంజనీరింగ్ పాత్ర చాలా క్లిష్టమైనది.

ప్రపంచాన్ని మెరుగైన నివాసయోగ్య ప్రదేశం గా మార్చే శక్తి ఇంజనీర్లకు ఉం దని రాష్ట్రపతి అన్నారు. వారు కనుగొనే పరిష్కారాలు మరియు భవిష్యత్తులో వారు రూపొందించే సాంకేతికతలు ప్రజల జీవన నాణ్యత ఆధారితంగా మరియు పర్యావరణ అనుకూలమైన విగా ఉండాలి.

ఇటీవల కాప్ 27లో, భారతదేశం పుడ మిని ఓ సురక్షిత గ్రహంగా ఉంచే తన భవిష్య దృష్టి కోణాన్ని పర్యావరణ హిత జీవన శైలి అనే ఒక పద మంత్రంలో పునరుద్ఘాటించింది. మనం మన వాతా వరణ లక్ష్యాలను సాధిస్తున్నాము, వాటిని ఉన్నతీకరణ చేస్తున్నాం. మనం పునరుత్పాదక శక్తి, ఇ-మొబిలిటీ, ఇథనాల్-మిశ్రమ ఇంధనాలు మరియు హరిత హైడ్రోజన్‌లో కొత్త ప్రయత్నాలను చేస్తున్నాము. ఈ కార్యక్రమాలు సాంకే తిక ఆవిష్కరణల ద్వారా పర్యావరణ పరం గా మెరుగైన ఫలితాలను సాధించవచ్చు.

నేటి ప్రపంచంలో సాంకేతిక సామా జిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, పర్యా వరణ మరియు భౌగోళిక రాజకీయ కోణాలను కలిగి ఉండని రాష్ట్రపతి అన్నారు. ఇది నిరంతరం అభివృద్ధి చెందుతోంది మరియు ప్రతి రంగాన్ని ప్రభావితం చేస్తుంది. ఇంజనీర్లు వినూత్న సాంకేతికతలతో ప్రజల ప్రయోజనాల కోసం ముందుకు వస్తారని మరియు ప్రజల జీవన నాణ్యతను మెరుగు పరుస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాలు, వృద్ధులు, దివ్యాంగులు మరియు ప్రత్యేక మద్దతు అవసరమయ్యే ఇతర వ్యక్తుల కోసం ఇంజనీరింగ్ పరిష్కారం గురించి కూడా ఆలోచించాలని ఆమె అన్నారు.

ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీలో మహిళల పాత్ర గురించి రాష్ట్రపతి ప్రస్తా విస్తూ, పెద్ద కంపెనీలకు నాయకత్వం వహిస్తున్న, స్టార్టప్‌లను ప్రారంభించి, టెలికాం, ఐటీ, ఏవియేషన్ యంత్రాల రూపకల్పన, నిర్మాణ పనులు, కృత్రిమ మేధస్సు వంటి అన్ని రంగాలలో ప్రధానమైన నాయకత్వ స్థానాలను అధిరోహించి సహకరిస్తున్న ఎందరో స్ఫూర్తిదాయకమైన మహిళల ఉదాహ ణలు మనకు ఉన్నాయని అన్నారు. సైన్స్ శాఖలను చేపట్టేందుకు మరింత మంది మహిళలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆమె ఉద్ఘాటించారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు గణితం భారత ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమైనవని ఆమె అన్నారు. యువకులను సాంకేతిక నిపుణులుగా, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దడం ద్వారా దేశాన్ని పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ వైపు నడిపించవచ్చు. మహిళలు సాంకేతిక రంగాలలో విభిన్న దృక్కోణాన్ని మరియు నైపుణ్యాలను కలిగి ఉంటారు. మహిళల గ్రహణ సామర్థ్యాలు వివిధ స్థాయిలలో జ్ఞానం మరియు సాంకేతికతలను గ్రహించే శక్తి అధికంగా కలిగి ఉంటారు. మహిళలు తమకు ఎదురయ్యే

(మిగతా 2లో)

ఢిల్లీలో జగన్ మార్క్ రాజకీయం

ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీ పర్యటన ముగిసింది. ప్రధాని మోదీ - కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో సీఎం సమావేశమయ్యారు. ఏపీకి నంబం ధించిన పాలనా - రాజకీయ అంశాలపైన చర్చించారు. ఏపీలో ఎన్నికలకు సిద్ధం అవుతున్న సీఎం జగన్ ఈ ఇద్దరు ముఖ్య నేతలతో ఏపీకి కేంద్రం నుంచి అందాల్సిన ప్రయోజనాల పైన ప్రధానంగా చర్చించారు. ఏపీలో తిరిగి 2014 పొత్తులు రిపీట్ చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు అడుగులు వేస్తున్న వేళ..సీఎం జగన్ ఢిల్లీ కేంద్రంగా తన మార్క్ రాజకీయం చూపించారు. ఢిల్లీ పర్యటన వేళ సీఎం జగన్ హ్యాపీగా ఉన్నారు. ఏపీలో పొత్తుల దిశగా ప్రతిపక్ష పార్టీల ప్రయత్నాల నడుమ ప్రధాని మోదీ - అమిత్ షా పూర్తి క్లారిటీ ఇచ్చి నట్లు తెలుస్తోంది. సీఎం జగన్ ప్రస్తా వించిన అంశాల్లో పూర్తిగా మద్దతుగా నిలు స్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

ప్రధాని మోదీతో సీఎం జగన్ సమావేశం వేళ ప్రధాని మోదీ సీఎం జగన్ దాదాపు 45 నిమిషాలు భేటీ అయ్యారు. ఏపీకి కేంద్రం నుంచి కావాల్సిన సాయం పైన చర్చించారు. అదే సమయంలో రాజకీయ చర్చలు జరిగాయని విశ్వసనీయ సమాచారం. వచ్చే మార్చి నుంచి విశాఖ కేంద్రంగా పాలన ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి నేరుగా ప్రధానికి వివరించినట్లు తెలుస్తోంది. అదే విధంగా మచిలీపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్ పైన వేస్తున్న అడుగులను ప్రధానికి సీఎం వివరించారు. రాజకీయంగానూ చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సారి ఏపీతో పాటుగా తెలంగాణ రాజకీయాలపైన ఇద్దరి మధ్య చర్చ జరిగిందని చెబుతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో తాజాగా చంద్రబాబు ఎంట్రీ పైనా ప్రస్తావనకు వచ్చిందని అధికార పార్టీలో చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామని ప్రధాని హామీ ఇచ్చారని..పరోక్షంగా పొ త్తుల అంశంలోనూ తన విధానం స్పష్టం చేసారని విశ్వసనీయ సమాచారం.

తెలుగు రాష్ట్రాల్లో కొత్త పొత్తులపైనా..! ఇప్పుడు ఏపీ కంటే తెలంగాణ రాజకీయాలు బీజేపీకి కీలకం. తెలంగాణలో మరో పది నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎలాగైనా టీఆర్ఎస్ ను ఓడించాలనేది బీజేపీ లక్ష్యం. ఇందుకోసం కలిసి వచ్చే అంశాల పైన ఫోకస్ పెట్టారు. బీజేపీ అవసరాన్ని తనకు అనుకూలంగా మలచుకొనేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు వ్యూహాత్మకంగా తొలి అడుగు వేసారు. చంద్రబాబు తెలంగాణ రాజకీయాల్లో రీ ఎంట్రీ ఇవ్వటం..టీఆర్ఎస్ నేతల స్పందనతో కావాల్సిన ప్రచారం చేస్తోంది. తెలంగాణ నుంచి ఏపీ దిశగా పొత్తు విస్తరించాలనేది అసలు లక్ష్యం. కానీ, తెలంగాణ బీజేపీ నేతలు టీడీపీ - జనసేనతో పొత్తుకు సిద్ధంగా లేరని..ఇదే విషయాన్ని పార్టీ ముఖ్య నాయకత్వానికి నివేదించారని సమాచారం. బీజేపీలోని కీలక నేతలు ఇదే విషయాన్ని నిర్ధారిస్తున్నారు. కానీ, పొత్తుల అంశంలో ప్రధాని మోదీ-హోం మంత్రి అమిత్ షాది తుది నిర్ణయం కావటంతో ఆ ఇద్దరి నేతల అభిప్రాయం కీలకంగా మారుతోంది.

సేంద్రీయ ఎరువు తయారీని ప్రోత్సహించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తడి చెత్త నుండి సేంద్రియ ఎరువు తయారీని ప్రోత్సహించాలని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు అధికారులను ఆదేశించారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్, 23వ వార్డు పరిధిలోని కేఆర్ఎం కోలని, చైతన్య నగర్, సీతమ్మధార, తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో తడి పొడి చెత్త సేకరణ పక్కాగా జరగాలని తడి చెత్త నుండి సేంద్రియ ఎరువు తయారీని ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. కేఆర్ఎం కోలనిలోని పొడి వ్యర్థాల సేకరణ విధానాన్ని, అక్కడ కొబ్బరి బొండాల నుండి పీచు తయారు చేయు విధానము, తడి చెత్త నుండి సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని పరిశీలించి వారికి తగు సూచనలు చేశారు. అలాగే కేఆర్ఎం కోలని స్మశాన వాటికలో వ్యర్థాల తరలింపు కొరకు మినీ ట్రాన్స్పోర్టేషన్ ఒకటి ఏర్పాటుకు అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వార్డులో రోడ్లు, కాలువల పనులు ఎక్కడెక్కడ జరుగుతున్నాయని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకుని, సీతమ్మధార ప్రధాన రహదారిలో రోడ్లు నిర్మాణాన్ని పరిశీలించారు. పాండురంగాపురం వాణిజ్య సముదాయం నిర్మించి 30 ఏళ్ళు కావడంతో మరమ్మత్తులు చేసినా ప్రయోజనం ఉండదని, ప్రస్తుతం జరుగుతున్న పనులు నిలిపివేయాలని ఆదేశించారు. బీచ్ రోడ్డు మరుగుదొడ్ల నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. వార్డులో యూజర్ చార్జీల వసూళ్ల గురించి ప్రజలకు అవగాహన ఏ విధంగా చేస్తున్నారో కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. తమ వార్డులో నీటి సరఫరాలో తరచూ సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళారు. నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మంచి నీటి సరఫరా కార్య నిర్వాహక ఇంజనీర్ సుధాకర్ ను ఆదేశించారు. చైతన్య నగర్లో రోడ్ల తగాదాలను పరిశీలించి ఏ విధంగా పరిష్కరించాలో చూడాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి

(మిగతా 2లో)

అవంతి కళాశాలలో సృజన 2K22 సాంకేతిక ప్రదర్శన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక అవంతి కళాశాలలో సృజన 2322 పేరుతో రెండు రోజులు పాటు సాంకేతిక సమూనాల ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమానికి అతిథులుగా విశాఖ పట్టం గవర్నమెంట్ కెమికల్ ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి రమణ గారు రాంకో సిమెంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అనకాపల్లి శ్రీ సిహెచ్. సుబ్బారావు గారు హాజరయ్యారు. విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుటకు సాంకేతిక అభివృద్ధి చేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు డాక్టర్ కె.వి.రమణ, సిహెచ్ సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.మోహన్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు

ముఖ్య అతిథులు డాక్టర్ కె.వి రమణగారు మాట్లాడుతూ విద్యార్థులలో లాజికల్ రీజనింగ్, అర్థమెటిక్, మ్యాథ మెటిక్స్ నందు ప్రావీణ్యం సాధించడం ద్వారా పిల్లల్లో సాంకేతిక నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చునని తెలిపారు. గణి తం, సైన్సు శాస్త్రాల్లో ప్రావీణ్యం సంపా దించడం తో పాటు పాటు వాటిని ఆచ రణలో పెట్టడం ద్వారా విమర్శనాత్మకమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయవచ్చునని తెలిపారు

రాంకో సిమెంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సిహెచ్ సుబ్బారావు గారు మాట్లాడుతూ మనకు లభించే వనరులు పరిమితం కాబట్టి వనరులను సమర్థ వంతంగా ఉపయోగించడం ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గించవచ్చును. ముఖ్య మైన వనరులైన డబ్బు, ముడు పుదార్థాలు మరియు యంత్రాలను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా సత్ఫలితాలను సాధించవచ్చు ఆని తెలిపారు. మనం చేసే ప్రతి పని ప్రణాళికతో చేయాలని సూచించారు

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి మోహన రావు మాట్లాడుతూ సాంకేతిక నమూ నాల ప్రదర్శన ద్వారా విద్యార్థులలోని సాంకేతిక నైపుణ్యాన్ని వెలికి తీయ గలమని, ప్రతి విద్యార్థి హార్డ్ వర్క్ చేయడం ద్వారా ఫలితాలను సాధించ వచ్చు అంతేకాక స్మార్ట్ వర్క్ చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను తక్కువ సమయంలో సాధించవచ్చని తెలిపారు.

అవంతి కళాశాల వివిధ శాఖాధిపతులు మాట్లాడుతూ సాంకేతిక

(మిగతా 2లో)

కారుణ్య నియోమకాలు పొందిన వారు అంకిత భావంతో పని చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కారుణ్య నియామకాలు పొందిన వారు అం కిత భావంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున తెలిపారు. గురువారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎపియస్ఆర్టీసి లో ఏధులు నిర్వహిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులు 37 మందికి గ్రామ, వార్డు సచివాలయాలలో జిల్లా కలెక్టర్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియామకాలు పొందిన వారందరూ క్రమ శిక్షణతో పని చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయ డానికి చర్యలు చేపట్టాలన్నారు . ఈ నియా మకాలు పొందిన ప్రతి ఒక్కరూ వారికి ఇచ్చిన లక్ష్యాలతో ప్రగతి సాధించాలని, ఏధి నిర్వ హణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడ దన్నారు.

అనంతరం ఎపియస్ఆర్టీసి అసోసియేషన్ వారు జిల్లా కలెక్టర్ ను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. యస్.విశ్వనాధన్, డీఆర్వో శ్రీనివాసమూర్తి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జి అధికారి పూర్ణిమా దేవి, ఎపియస్ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి కుమార్, రీజనల్ మేనేజర్ అప్పలరాజు,

(మిగతా 2లో)

ముఖ్యమంత్రి సభా కార్యక్రమాలను పరిశీలించిన ఎంపీ సత్యవతి, మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కాలేజ్ శంకుస్థాపన కార్యక్రమానికి నర్సీపట్నం వస్తున్న సందర్భంగా బహిరంగ సభ స్థలాన్ని , హెలికాప్టర్ ప్రాంగణాన్ని ఏర్పాట్లను అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, నర్సీపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర పరిశీలించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ పరాన్ శెట్టి రవి సుభాష్, జాయింట్ కలెక్టర్ కల్పనా , అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి సాలి జిల్లా అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఇరుకు సందుల్లో.. ఇదేం ఖర్మ జనానికి

నెల్లూరు: తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా పర్యటనలో చోటు చేసుకున్న తొక్కిసలాట ఇప్పుడు రాజకీయంగా దుమారం రేపుతోంది. జిల్లాలోని కందుకూరు లో ఆయన నిర్వహించిన రోడ్ షో లో జరిగిన తొక్కిసలాటలో ఎనిమిది మంది దుర్మరణం పాలైన ఘటన పట్ల తెలుగుదేశం పార్టీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారతీయ జనతా పార్టీ, జనసేన సహా అన్ని పార్టీలు దీనిపై స్పందించాయి.

తొక్కిసలాటలో.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే వ్యతిరేకంగా చంద్రబాబు చేపట్టిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి.. ఆందోళనలో భాగంగా కందుకూరులో నిర్వహించిన రోడ్ షో లో తొక్కిసలాట సంభవించిన విషయం తెలిసిందే. చంద్ర బాబు వాహనంపై నుంచి ప్రసంగిస్తున్న సమ యంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. ఇరుకైన ప్రదేశం కావడం, పక్కనే మురుగునీటి పారుదల కాలువ ఉండటం వల్ల వంటివి ప్రమాదానికి దారి తీశాయి.

మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా.. ఈ ఘటనలో మరణించిన వారి కుటుం బాలకు ప్రభుత్వం తరఫున వైఎస్ జగన్ రెండు లక్షల రూపాయల నష్ట పరిహారాన్ని ప్రకటించారు. గాయపడ్డ వారికి 50 వేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయాన్ని అం దించారు. అటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ ఘటన పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.

హోం మంత్రి విమర్శలు.. ఈ ఘటన పట్ల తాజాగా హోం శాఖ మంత్రి తానేటి వనిత స్పందించారు. మృతిచెందిన వారి కుటుంబా లకు సానుభూతి తెలిపారు.

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

సాంకేతిక ప్రయోజనాలు మారుమూల ప్రాంతాలకు, నిరుపేదలకు చేరాలి: రాష్ట్రపతి

సవాళ్లను అధిగమించి కెరీర్‌లో ఎదగాలని ఆమె అన్నారు. విద్యార్థులు స్వయం సాధికారతతో పాటు ఇతరులకు కూడా సాధికారత కల్పించాలని రాష్ట్రపతి సూచించారు. కేవలం తమ విజయం, సంతోషాలతో సంతృప్తి చెందకూడదని ఆమె అన్నారు. దేశం పట్ల మరియు మొత్తం మానవాళి పట్ల వారికి కర్తవ్యం ఉంది. వారు తమ ప్రతిభను మరియు సాంకేతిక సామర్థ్యాలను విస్తృత ప్రయోజనం కోసం ఉపయోగించాలి.

సాంకేతిక ప్రపంచంలోకి ప్రొఫెషనల్‌గా ప్రవేశించేందుకు అనేక మంది యువతులకు జి ఎస్ ఐ టి ఎస్ అవకాశాలను కల్పించిందని రాష్ట్రపతి ప్రశంసించారు. మహిళా దక్షత సమితి మహిళలకు అన్ని విధాలా అండగా నిలుస్తూందని కొనియాడారు. సమితి ఆధ్వర్యంలోని కళాశాలలు నిరుపేద మహిళలను అభివృద్ధి, సంరక్షణ, పోషణ మరియు సాధికారత కల్పిస్తాయని ఆమె పేర్కొన్నారు.

సేంద్రీయ ఎరువు తయారీని ప్రోత్సహించండి

డాక్టర్ కె.ఎస్.ఎల్లి శాస్త్రి, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, పర్యవేక్షక ఇంజినీర్ సత్యనారాయణ రాజు, ఏపీపీ వెంకటేశ్వర్లు, ఏఎంఓహెచ్ డాక్టర్ సునీల్, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీనివాస రావు, సుధాకర్, జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవంతి కళాశాలలో సృజన 2K22 సాంకేతిక ప్రదర్శన

ప్రదర్శన ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించవచ్చని కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి వివరించారు.

ఈ సాంకేతిక ప్రదర్శనకు వివిధ కళాశాలలు, పాఠశాల నుండి విద్యార్థులు తయారు చేసిన సాంకేతిక నమూనాలను నమూనాల ప్రదర్శనకు ఆహ్వానించారు. ఉత్తమ నమూనాలకు బహుమతులు ప్రధానం చేయనున్నారు.

అవంతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు సుమారు 40 సాంకేతిక నమూనాలను ప్రదర్శన లో ఉంచారు, మరియు సుమారు 15 పాఠశాల నుంచి 1200 మంది విద్యార్థులు ఆయా పాఠశాల నుండి 70 సాంకేతిక నమూనాలను ప్రదర్శనలో ఉంచడం జరిగింది. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి మోహన్ రావు గారు ముఖ్య అతిథులను సాలువతో సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ %=%. ప్రసాద్ రావు గారు, కన్వీనర్ డాక్టర్ %జా% గోవింద గారు ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ టి శ్రీనివాసరావు గారు వివిధ శాఖాధిపతులు, అధ్యాపకులు మరియు ఏవో డానియల్ రాజు ఆఫీస్ సిబ్బంది హాజరయ్యారు.

కాలుష్య నియంత్రణకాలు పొంగిన వారు అంగీకరి భావించుతో పని చేయాలి

జిల్లా పంచాయితీ అధికారి అప్పలరాజు, పంచాయితీ రాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవింద్ర , సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు సందుల్లో.. ఇదేం ఖర్మ జనానికి

చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చితోనే ఈ సంఘటన జరిగిందని ఆరోపించారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకొంటోన్న చంద్రబాబుకు చంద్రబాబు రాత్రి పూట, ఇరుకు సందుల్లో సభ పెట్టకూడదనే విషయం తెలియదా అంటూ ప్రశ్నించారు. ఇరుకు సందుల్లో.. ఇదేం ఖర్మ ప్రజలకు అంటూ మండిపడ్డారు.

ఇరుకు సందుల్లోనా.. తన రోడ్ షోలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చూపించుకోవడానికి ఇలాంటి ఇరుకు సందుల్లో బహిరంగ సభలు, రోడ్ షోలను చంద్రబాబు నిర్వహిస్తోన్నారని ఆరోపించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజమండ్రిలో గోదావరి పుష్కరాల్లో కూడా పబ్లిసిటీ పిచ్చితో చంద్రబాబు 29 మంది ప్రాణాలను బలితీసుకున్నారని తానేటి వనిత గుర్తు చేశారు. చంద్రబాబుకు ఇదేమి పబ్లిసిటీ పిచ్చి అంటూ ప్రజలందరూ చెప్పుకొంటోన్నారని పేర్కొన్నారు.

ప్రజలను బాధపెట్టడానికే.. గాయపడిన వారిని స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుంటే ఇక్కడే ఉండాలని, తాను మళ్లీ వచ్చి మాట్లాడతానని చంద్రబాబు చెప్పడం వెనుక అర్థం ఏమిటని తానేటి వనిత నిలదీశారు. వైఎస్ జగన్ సంక్షేమ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, అందుకే వారిని బాధపెట్టడానికే చంద్రబాబు ఇలాంటి రోడ్ షోలను చేపడుతున్నారని విమర్శించారు. కందుకూరు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారని, ఈ ఘటనకు కారణమైన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఆరిలోవేలో క్రీడా పోటీలు ప్రారంభం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసి 13 వ వార్డు పరిధిలో స్కిల్ డెవలప్మెంట్ వె నుక గల మామిడి తోటలో వైయస్సార్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలను వార్డు అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ పోటీల్లో 30 టీములు పాల్గొంటాయని ఈ పోటీలు మూడు రోజులపాటు జరుగుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి ప్రీరాజు,వెంకటరెడ్డి, పోలారావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదే లేదు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేదే లేదని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు శానిటరీ ఇన్స్పెక్టర్లను హెచ్చరించారు. గురువారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్ఎల్లి శాస్త్రి, ఏఎంఓహెచ్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్ లతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరం ఎంతో సుందరమైన నగరమని ఎంతోమంది పర్యాటకులు నగరానికి వస్తుంటారని నగరాన్ని శుభ్రంగా ఉంచే బాధ్యత శానిటరీ ఇన్స్పెక్టర్ దేనిని, పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా వ్యర్థాలు పడే ప్రతి మూలాలు మీకు తెలిసిన ప్రతి రోజు రెండు మూడు గంటలు శ్రమిస్తే నగరంలో చెత్త కనిపించదని, పిన్ పాయింట్ వారీగా పారిశుద్ధ్ కార్మికులని సర్దుబాటు చేసి నిర్ణీత సమయానికే వ్యర్థాలు తొలగించాలని ఆదేశించారు. ప్రతి రోజు శానిటరీ కార్యదర్శులతో సమీక్షించి ఆయా ప్రాంతాలలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. యూజర్ చార్జీలు మందకొడిగా వసూల్ అవుతున్న దృష్ట్యా వసూలు వేగవంతం చేయాలని, ప్రతి ఇంటి నుండి నిర్ణయించిన యూజర్ చార్జీలను వసూలు అయినట్లయితే జివిఎంసి నిధులు వెచ్చించాల్సిన అవసరం ఉండదని, ఆ సొమ్మును మౌళిక వస్తువులు కల్పనకు ఉపయోగిస్తామని, అలాగే తడి-పొడి చెత్త నిర్వహణ జరిగే విధంగా చూడాలని, క్లాప్ వాహనాలను ఆ వాహన డ్రైవర్ చే శుభ్రపరచి, వాహనం నుండి దుర్వాసన రాకుండా చూడవలసిన బాధ్యత శానిటరీ ఇన్స్పెక్టర్ దేనిని కమిషనర్ తెలిపారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు బాధ్యతతో విధులు నిర్వర్తిస్తే ఆ ఘనత మీతో పాటు జివిఎంసి యంత్రాంగంపై ఉంటుందన్నారు. నిషేధిత ప్లాస్టిక్ దుకాణాలో అమ్మకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. ట్రేడ్ లైసెన్సులు ప్రతి దుకాణదారుడు కలిగి ఉండే విధంగా చూడాలని, సచివాలయ పరిధిలోని ఎన్ని వాణిజ్య సముదాయాలు ఉన్నాయో వారందరికీ ట్రేడ్ లైసెన్స్ లు ఉన్నాయా... లేవా... అని తనిఖీలు నిర్వహించాలన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమం

పార్వతీపురం (విశాఖ సమాచారం) :డికే పట్టం సచివాలయం పరిధిలో నాల్గవ రోజున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను నేరుగా వారి గడపల వద్దన కలుసుకుని వారు పొందిన సంక్షేమ పథకాలను తెలిపి, వారికి గల సమస్యలను పరిష్కరిస్తూ సీఎం వైఎస్ జగన్ ని దీవించమని కోరుతూ ప్రజలందరి వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు తీసుకున్నఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం రూరల్: మండల పరిధిలో గల డికే పట్టం సచివాలయం పరిధిలో అదే గ్రామంలో గురువారం నాడు ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 4వ రోజున చేపట్టి గ్రామంలో గల ప్రతీ ఒక్కరి ఇంటి గడపల వద్దనే ప్రజలను నేరుగా కలుసుకోవడం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్, గ్రామ వైస్సీపీ నాయకులు , గ్రామ పెద్దలు, కార్యకర్తలు అందరూ కలిసి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు నాయకులు, అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లుతో కలిసి గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం వారికి అందచేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రతీ ఒక్కరూ కూడా రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని అందుకు మీ అందరి ఆశీర్వాదములు కావాలి అని ఎమ్మెల్యే ప్రజలను కోరడం జరిగినది. అలానే ఆయా గ్రామాలలో గల సమస్యలను గుర్తించి వారిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల జెడ్పీటీసీ ఎంపీపీ మజ్జి శోభారాణి, ఏఎంసి చైర్ పర్సన్ ఏం భాగ్యశ్రీ, బలగ రేవతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఆత్మ చైర్మన్ వై తిరుపతిరావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు బి రవి కుమార్, జి శంకర్రావు, పి సూరి బాబు, ఎస్ శ్రీరాములు, బి శ్రీరంజన్, వై వెంకటరమన, ఎస్ శ్రీరాములు నాయుడు, వైస్సీపీ సీనియర్ నాయకులు ఏం సత్యం నాయుడు, బలగ నాగేశ్వరరావు, బి కృష్ణమూర్తి, వి గురురాజు, ఏం విశ్వనాథం, బి రామకృష్ణ, వై ప్రతాప్, ఎస్ రాజారావు, సిహెచ్ శివాజి, కే సత్యన్నారాయణ, టి రవికుమార్, బి త్రినాథ, స్కూల్ కమిటీ చైర్మన్ పి శ్రీనివాసరావు, ఏ రామకృష్ణ, ఉదయాన సంకుంతలమ్మ, ఎక్స్ సర్పంచ్ మహాపాత్రు రాజులమ్మ, గణేష్, మజ్జి కృష్ణ, సుందరరావు, సన్యాసి నాయుడు, లచ్చయ్య, మండల అధికారులు ఎంపీడిఓ, ఏంఆర్ఓ, ఏఓ, ఏఈఓ, ఏపీఎం, వ్యవసాయ అధికారి, హౌసింగ్ ఏఈ, ఎలక్ట్రికల్ ఏఈ, ఇతర అధికారులు, స్టేట్ తైక్వెర్డ్లు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డిసెంబర్ 30వ తేదీ న పశ్చిమ బంగాల్ నుసందర్శించనున్న ప్రధాన మంత్రి

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2022వ సంవత్సరం డిసెంబర్ 30వ తేదీ న పశ్చిమ బంగాల్ ను సందర్శించనున్నారు. సుమారు 11 గంటల 15 నిమిషాల వేళ లో ప్రధాన మంత్రి హావ్ డా రైల్ వే స్టేషన్ కు చేరుకొని, హావ్ డా నుండి న్యూ జల్ పాయిగుడి మధ్య నడిచే వందే భారత్ ఎక్స్ ప్రెస్ కు ప్రారంభ సూచకంగా ఆకుపచ్చటి జెండా ను చూపెడతారు. కోల్ కాతా మెట్రో యొక్క పర్పల్ లైన్ లో భాగం గా ఉన్నటువంటి జోకా-తారాతలా మార్గాన్ని కూడా ఆయన ప్రారంభిస్తారు. అంతేకాకుండా, వివిధ రైల్ వే ప్రాజెక్టుల కు ఆయన శంకుస్థాపన చేయడం తో పాటు గా ఆ ప్రాజెక్టుల ను దేశ ప్రజల కు అంకితం కూడా చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటల వేళ లో ప్రధాన మంత్రి ఐఎన్ఎస్ నేతాజి సుభాష్ కు చేరుకొని నేతాజి సుభాష్ విగ్రహాని కి పుష్పాంజలి ని సమర్పిస్తారు. దీనితో పాటు గా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ - నేషనల్ ఇన్స్ టిట్యూట్ ఆఫ్ వాటర్ ఎండ్ సేనిటేశన్ (డిఎస్ ఏఎమ్-ఎన్ఐడబ్ల్యుఎఎస్) ను ప్రారంభిస్తారు. స్వచ్ఛ గంగ జాతీయ ఉద్యమం లో భాగం గా పశ్చిమ బంగాల్ కై అనేక మురికినీటి సంబంధి మౌలిక సదుపాయాల పథకాల కు ఆయన శంకుస్థాపన చేయడమే కాకుండా ఆ పథకాల ను దేశ ప్రజల కు అంకితం చేయనున్నారు. ఆయన మధ్యాహ్నం దాదాపు గా 12 గంటల 25 నిమిషాల వేళ లో నేషనల్ గంగ కౌన్సిల్ యొక్క రెండో సమావేశాని కి అధ్యక్షత వహిస్తారు.

ఐఎన్ఎస్ నేతాజి సుభాష్‌లో ప్రధాన మంత్రి

దేశం లో సహకారాత్మక సమాఖ్య వాదాని కి ప్రోత్సాహాన్ని ఇచ్చేటటువంటి మరొక చర్య లో భాగం గా, ప్రధాన మంత్రి కోల్ కాతా లో 2022 డిసెంబర్ 30 తేదీ నాడు నేషనల్ గంగ కౌన్సిల్ (ఎన్ జిసి) తాలూకు రెండో సమావేశాని కి అధ్యక్షత వహించనున్నారు. జల శక్తి శాఖ కేంద్ర మంత్రి తో పాటు కౌన్సిల్ లో సభ్యులైన ఇతర కేంద్ర మంత్రులు, అలాగే ఉత్తరాఖండ్, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, ఝార్ ఖండ్, ఇంకా పశ్చిమ బంగాల్ ల ముఖ్యమంత్రులు ఈ సమావేశం లో పాలుపంచుకొనునారు. గంగ నది పునరుద్ధరణ మరియు ఆ నది యొక్క ఉప నదుల లో కాలుష్యం నివారణ ప్రధానమైన పర్యవేక్షణ ల పూర్తి బాధ్యత ను నేషనల్ గంగ కౌన్సిల్ కు అప్పగించడమైంది.

నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగ (ఎన్ఎమ్సిజి) లో భాగం గా 990 కోట్ల రూపాయల కు పై చిలుకు వ్యయం తో అభివృద్ధి పరిచిన 7 మురికినీటి సంబంధి మౌలిక సదుపాయాల పథకాల (20 మురికినీటి శుద్ధి ప్లాంటు లు, ఇంకా 612 కి.మీ. నెట్ వర్క్ దీనిలో భాగం గా ఉన్నాయి) ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టుల తో నబాద్వీప్, కఛార్ పాడా, హలిశర్, బజ్-బజ్, బైరక్ పోర్, చందన్ నగర్, బాంస్ బేరియా, ఉత్తరాపాడా కాట్ రుంగ్, బైద్యాబాతి, భద్రేశ్వర్, నైహాటీ, గారులియా, తీతాగఢ్ మరియు పానిహాటీ ల పురపాలక సంఘాల కు ప్రయోజనం సిద్ధించనుంది. ఈ ప్రాజెక్టులు పశ్చిమ బంగాల్ లో మొత్తం 200 ఎమ్ఎల్ డి మురికినీటి శుద్ధి సామర్థ్యాని కి దన్నుగా నిలువనున్నాయి.

నేషనల్ మిషన్ ఫార్ క్లీన్ గంగ లో భాగం గా 1585 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో అభివృద్ధి చేయబోయే 5 మురికినీటి సంబంధి మౌలిక సదుపాయాల పథకాల (వీటిలో 8 మురుగునీటి పారుదల ప్లాంటులు మరియు 80 కిమీ నెట్ వర్క్ కలిసి ఉంటాయి) కు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు లు పశ్చిమ బంగాల్ లో 190 ఎమ్ఎల్ డి సామర్థ్యం తో కూడిన నూతన సీవర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ సామర్థ్యాన్ని జత చేయగలవు. ఈ ప్రాజెక్టుల తో ఉత్తర బైరక్ పోర్, హుగలీ-చిన్ సురా, కోల్ కాతా కెఎమ్ సి ఏరియా - గార్డన్ రీచ్, ఇంకా ఆది గంగ (టాలీ నాలా) లకు మరియు మహేన్ తాలా పట్టణానికి ప్రయోజనం చేకూరనుంది.

సుమారు 100 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో జోకా, డాయమండ్ హార్బర్ రోడ్, కోల్ కాతా ప్రాంతం లో అభివృద్ధి పరచినటువంటి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ -నేషనల్ ఇన్స్ టిట్యూట్ ఆఫ్ వాటర్ ఎండ్ సేనిటేశన్ (డిఎస్ ఏఎమ్-ఎన్ఐడబ్ల్యుఎఎస్) ను ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారు. ఈ సంస్థ భారతదేశం లో జలం, పారిశుధ్యం, ఇంకా స్వస్థత (డబ్ల్యుఎఎస్ హెచ్) అంశాల పై పర్యవేక్షణ ను చేపట్టే అత్యున్నత సంస్థ గా సేవల ను అందించనుంది. అంతేకాకుండా, ఇది కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక ప్రభుత్వాల కు సమాచారం మరియు జ్ఞానం తాలూకు కేంద్ర స్థలం గా కూడా ఉంటుంది.

హావ్ డా రైల్ వే స్టేషన్ లో ప్రధాన మంత్రి

హావ్ డా ను న్యూ జల్ పాయిగుడి తో కలిపే వందే భారత్ ఎక్స్ ప్రెస్ కు ప్రధాన మంత్రి హావ్ డా రైల్ వే స్టేషన్ లో ప్రారంభ సూచక ఆకుపచ్చటి జెండా ను చూపెట్టనున్నారు. ఈ అత్యధునాతనమైనటువంటి సెమీ హై స్పీడ్ రైలుబండి లో ప్రయాణికుల కు అత్యాధునిక సదుపాయాల ను సమకూర్చడం జరిగింది. ఈ రైలుబండి రాక, పోక లు జరిపేటప్పుడు మార్గమధ్యం లో మాల్ దా టౌన్, బార్ సొయి

మరియు కిశన్ గంజ్ స్టేషన్ లలో ఆగుతుంది.

ప్రధాన మంత్రి జోకా-ఎస్ ప్లేనెడ్ మెట్రో ప్రాజెక్టు (పర్పల్ లైన్) లో భాగం గా ఉన్న జోకా-తారాతలా మార్గాన్ని ప్రారంభించనున్నారు. 6.5 కిలో మీటర్ ల మేరకు ఏర్పాటు చేసిన ఈ మార్గం లో మొత్తం ఆరు స్టేషన్ లను 2475 కోట్ల రూపాయల కు పైగా ఖర్చు తో నిర్మించడం జరిగింది. ఆ ఆరు స్టేషన్ ల పేరు లు.. జోకా, ఠాకుర్ పుకుర్, సఖర్ బాజార్, బేహాలా చౌరస్తా, బేహాలా బాజార్ మరియు తారాతలా గా ఉన్నాయి. కోల్ కాతా నగరం లో దక్షిణ దిక్కున ఉన్నటువంటి సర్ సునా, డాక్ ఘర్, ముచిపాడా లతో పాటుగా దక్షిణ 24 పరగణా ల ప్రయాణికుల కు ఈ ప్రాజెక్టు ప్రారంభం అయిన తరువాత చాలా మేలు కలుగనుంది.

ప్రధాన మంత్రి తన కార్యక్రమాల లో భాగం గా నాలుగు రైల్ వే ప్రాజెక్టుల ను దేశ ప్రజల కు అంకితం చేయనున్నారు. వీటిలో బోన్ చీ-శక్తిగఢ్ మూడో మార్గాన్ని 405 కోట్ల రూపాయల ఖర్చు తో అభివృద్ధి పరచడమైందిబీ దాన్ కునీ-చందన్ పుర్ నాలుగో లైన్ ప్రాజెక్టు ను 565 కోట్ల రూపాయల ఖర్చు తో అభివృద్ధి పరచడమైందిబీ నిమితియా- న్యూ ఫరక్కా డబల్ లైన్ ను 254 కోట్ల రూపాయల ఖర్చు తో అభివృద్ధి పరచడమైందిబీ అలాగే అంబారీ ఫరక్కా-న్యూ మాయానగరీ- గుమానీహాట్ డబ్లింగ్ ప్రాజెక్టు ను 1080 కోట్ల రూపాయల కు పైగా వ్యయం తో అభివృద్ధి పరచడం జరిగింది. 335 కోట్ల రూపాయల కు పైగా ఖర్చు తో అభివృద్ధి చేయనున్న న్యూ జల్ పాయిగుడీ రైల్ వే స్టేషన్ పనుల కు కూడా ప్రధాన మంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

పంచాంగం

శుక్రవారం 30-12-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
పుష్య మాసం

తిథి : శు. అష్టమి రా. 11.44
నక్షత్రం : ఉత్తరాభాద్ర సా. 05.03
వర్జ్యం : తె. 04.49 ల 06.02



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

హెడ్ క్వార్టర్స్ డి.ఎస్.పిగా నాగేశ్వర రావు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం హెడ్ క్వార్టర్స్ డి.ఎస్.పిగా బలివాడ నాగేశ్వర రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ పోలీస్ అకాడమీ, ఇంటెలిజెన్స్ విభాగాల్లో పని చేశారు. పదోన్నతిపై హెడ్ క్వార్టర్స్ డి.ఎస్.పీగా నియమితులు అయ్యారు.

కాంగ్రెస్‌ను నడిపేది ఖర్గే కాని, నాయకత్వం మాత్రం గాంధీలదే!

న్యూఢిల్లీ: గాంధీ కుటుంబ విధేయుడు, మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్ మరోసారి తన విధేయతను ప్రదర్శించారు. రాహుల్ గాంధీని మానవాతీతుడిగా ఇటీవల అభివర్ణించిన ఆయన తాజాగా ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కాంగ్రెస్‌ను నడిపేది మల్లికార్జున ఖర్గే అని, నాయకత్వం మాత్రం గాంధీలదేనని తెలిపారు. దీనిపై బీజేపీ స్పందిస్తూ, ఖర్గే కాంగ్రెస్ పార్టీకి రిమోట్ కంట్రోల్ అధ్యక్షుడా? రబ్బర్ స్టాంప్ అధ్యక్షుడా? అని ప్రశ్నించింది.సల్మాన్ ఖుర్షీద్ డిసెంబరు 26న విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర ను ప్రశంసించారు. ఆయన మానవాతీతుడని కొనియాడారు. తాము చలిని తట్టుకునేందుకు జాకెట్లను ధరిస్తుండగా, గాంధీ మాత్రం కేవలం టీ-షర్ట్ ధరించి నడుస్తున్నారని చెప్పారు. రాహుల్ గాంధీ ఓ యోగి వంటివారని, ఆయన కూడా తనను తాను ఆ విధంగానే చెప్పుకుంటున్నారని అన్నారు. దృష్టిని కేంద్రీకరించి తపస్సు చేస్తున్నారన్నారు.

ముత్యాలమ్మ పాలెం లో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసిన సర్పంచ్ చింతకాయల

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న . ప్రవేశపెట్టిన 8 వ తరగతి చదువుతున్న ,విద్యార్థిని, విద్యార్థులు లకు , ప్రధానోపాధ్యాయులు కె యస్ మూర్తి అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి గా గ్రామ సర్పంచ్, అనకాపల్లి జిల్లా పంచాయతీ సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల సుజాత ముత్యాలు పాల్గొని విద్యార్థులకు బైజూస్ యాప్ తో కూడిన సాంసంగ్ ట్యాబులు లను గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మొరు ,ఎంపిటిసి అల్లిల్లి దేవిరవి, వైయస్సార్ సీపీ నాయకులు ,బొంది అచ్చిబాబు, సూరాడ స్పీడ్ మసేను , మసేను , సూరాడ ముత్యాలరావు, స్కూల్ చైర్మన్ శివ, గ్రామ, నాయకులు కణితి చినసోమేశ్వరరావు, చింతకాయల దేముడు , గనగళ్ళ దేముడు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జోన్ ఫోర్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించిన ఏఎంఓహెచ్

కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): రివ్యూ మీటింగ్ లో డెంగ్యూ మలేరియా డోయల రాకుండా ఏ విధంగా చర్యలు తీసుకోవాలి వార్డు పరిసర ప్రాంతంలో ఏ విధంగా శుభ్రం ఉంచుకోవాలి జనాలకి అవగాహన పెంచే విధంగా జనాలకి అవగాహన పెంచి మన జోన్ ప్రజలందరూ సంతోషంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జోన్ ఫోర్ సానిటరీ ఇన్స్పెక్టర్ లందరికి చూ చ నలు ఇచ్చారు

కార్మిక చైతన్య జాతూకు స్వాగతంగా ర్యాలీ

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరగబోవు సిఐటియు 16 వ రాష్ట్ర మహాసభ ను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం కార్మిక చైతన్య యాత్ర శ్రీకాకుళం నుంచి విశాఖకు చేరుకుంది. దీనిలో భాగంగా విశాఖ సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘ నాయకులు, పెద్ద ఎత్తున జాతీయ రహదారి పాత డైరీ ఫారం కూడలి వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి పెద్ద ఎత్తున కార్లు,ఆటోలు, బైకులతో కార్మిక ర్యాలీగా హనుమంతువాక, ఇసుకతోట, మద్దిలపాలెం, జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు వెళ్లారు. సిఐటియు జిల్లా జనరల్ సెక్రెటరీ ఆర్. కె. ఎస్. వి కుమార్, జిల్లా సెక్రెటరీ జగన్, పబ్లిక్ సెక్టర్ కోఆర్డినేటర్ మంగళం, మోటార్ ట్రాన్స్ పోర్టు యూనియన్ సెక్రటరీ జి. అప్పలరాజు, ఆటో యూనియన్ నాయకులు కె . సత్యనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.వెంకట్రావు, క్యాబ్ యూనియన్ సెక్రటరీ శ్రీరాములు తదితరులు స్వాగతం పలికారు.

దివ్యాంగులకు రూ. 26 లక్షల విలువైన ఉపకరణాల పంపిణీ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ కార్యక్రమం ద్వారా ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యాను ఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (అలింకో), కాకినాడ జిల్లా పరిపాలనా యంత్రాంగం సహకారంతో 123 మంది దివ్యాంగులకు సుమారు రూ. 26 లక్షలు విలువచేసే ఉపకరణాలు అందించినట్లు పవర్‌గ్రిడ్ డీజీఎం ఎస్ఎస్ఆర్‌కే ప్రసాద్ తెలిపారు. గురువారం దివ్యాంగులకు 251 రకాల ఉపకరణాల పంపిణీ కార్యక్రమం కాకినాడ డా. బీఆర్ అంబేద్కర్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా.. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద దేశ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ స్ఫూర్తిని ఇతర సంస్థలు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా సీపీవో పి.శ్రీనాథ్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారి వి.కామరాజు, కాకినాడ రూరల్ ఎంపీడీవో జె.శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.

చైనాపై నిషేధం దిశగా భారత్

న్యూఢిల్లీ: చైనా పుట్టించిన రోగం ప్రపంచాన్ని ఇప్పటికీ వదలడం లేదు. చైనాలోని హూహాన్ లో పుట్టిన కరోనా వైరస్ ప్రపంచ దేశాలకు పాకి అన్ని దేశాల్లో మరణ మృదంగం వినిపించింది. తొలుత కూడా చైనా తమ దేశంలో పుట్టిన కరోనా రోగాన్ని దాచేసింది. అందరినీ అన్ని దేశాలకు పంపించి ప్రపంచమంతా పాకేలా చేసింది. అమెరికా యూరప్ భారత్ సహా ఎన్నో దేశాల్లో లక్షల్లో జనం చనిపోయారు. సామాన్యులు ప్రముఖులు అన్న తేడా లేకుండా అందరినీ ఈ వైరస్ కబళించింది.ఇప్పుడు మరోసారి చైనా అలాంటి కుట్రనే పన్నుతోంది. చైనాలో ఇప్పుడు కరోనా కల్లోలం చోటుచేసుకుంది. దాదాపు 25 కోట్ల మందికి కరోనా సోకింది. అక్కడి స్మశానాలు కరోనా మృతదేహాలతో నిండిపోయాయి. అస్పత్రులన్నీ కరోనా రోగులతో ఫుల్ అయ్యాయి. ఇంతటి కరోనా కల్లోలం వేళ చైనా తీసుకున్న ఈ నిర్ణయం అన్ని దేశాలకు వణుకుపుట్టిస్తోంది. ప్రపంచంపైకి మరోసారి తన డెంజరస్ వైరస్ లను పంపించేందుకు చైనా కుట్ర పన్నుతోంది.

చైనాలో రూపాంతరం చెందిన మరో కొత్త వేరియంట్ తో ప్రపంచం అల్లాడిపోవాలని మరోసారి కుట్ర పన్నింది. ఇంతటి కరోనా కల్లోలం వేళ చైనా దేశం విదేశీ ప్రయాణాల మీద ఆంక్షలు ఎత్తి వేసింది. ఇది అత్యంత ప్రమాదకరమైన నిర్ణయంగా చెప్పొచ్చు. చైనా సరిహద్దులను తెరవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల్లో ఈ నిర్ణయం కొత్త జోష్ నింపిన ఈ చైనీయులు వచ్చే దేశాలు మాత్రం హడలి చస్తున్నాయి.కరోనా పుట్టిన మూడేళ్ల తర్వాత అందరి ప్రజలకు విదేశాలకు వెళ్లేందుకు చైనా అనుమతించడం పెనుదుమారం రేపుతోంది. అక్కడి ప్రజలు సంతోషించినా.. అన్ని దేశాల వారు ఆందోళన చెందుతున్నారు. డిసెంబర్ చివరన న్యూఇయర్ సంబరాలను చేసుకునేందుకు చైనీయులకు విదేశాలకు వెళ్లేందుకు అక్కడి ప్రభుత్వం అనుమతించింది.

దీంతో చైనా దేశం నుంచి ప్రపంచ ప్రఖ్యాత టూరిస్ట్ స్పేసులకు వెళ్లేందుకు చైనా ప్రజలు పర్యాటకులు పోటీపడుతున్నారు. మామూలు రోజుల్లో కంటే 10 రెట్లు బుకింగ్ అయ్యాయని చైనా టూరిస్ట్ వెబ్ సైట్లు చెబుతున్నాయి. ఇక విదేశాల నుంచి రాకపోకలు సాగించేవారికి

క్వారంటైన్ నిబంధనను చైనా ఎత్తేస్తోంది. విదేశాల్లోని చైనీయులు కూడా స్వదేశానికి రావడానికి సిద్ధపడుతున్నారు.మరోవైపు ఈ పరిణామం ప్రపంచ దేశాలకు గుబులు పుట్టిస్తోంది. చైనా పర్యాటకులతోపాటు కరోనా కూడా అన్ని దేశాలకు వచ్చిపడుతుందని భయాలు అన్ని దేశాలను వెంటాడుతున్నాయి. దీంతో ఈ కరోనా కల్లోలం వేళ చైనా నుంచి వచ్చే ప్రజలపై నిషేధం విధించేందుకు అమెరికా భారత్ తోపాటు పలు యూరప్ దేశాలు సమాయత్తం అవుతున్నట్టు చెప్తోంది. ముఖ్యంగా భారత ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసేందుకు నిర్ణయించినట్టు సమాచారం.

మల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి సహకరించండి : గిరి పుత్రుల మొర

పాలూరు, (విశాఖ సమాచారమ్): పాచిపెంట మండల పరిధిలో పెద్దవలస గ్రామ పంచాయతీ ఈతమానువలస గ్రామం కొండలపై వెలసిన మల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి ప్రజలు గ్రామ పెద్దలు సర్పంచ్ లు సహాయ సహకారాలు అందజేసి గుడి నిర్మాణం చేయాలని గిరిజనులు కోరుతున్నారు. గిరి పుత్రులు ఆరాధ్య దైవం మల్లమ్మ తల్లి కొలవడం జరుగుతుందన్నారు. పూర్వం నుండి పద్మాపురం పెద్దవలస పంచాయతీ కి చెందిన ఈతమానువలస మెట్టవలస తెడ్డెదవలస గ్రామాలకు చెందిన గిరిజనుల అమ్మవారుని కొలవడం జరుగుతుందన్నారు. గుడి శిథిలావస్థకు చేరుకుంది. కొండలపై అమ్మవారి రాతి విగ్రహాలకు ఒడిశా నుంకి గ్రామానికి చెందిన జన్ని సింహాలు పూజారిగా పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గుడికి వెళ్లడానికి రహదారి నిర్మాణం లేకపోవడం తో భక్తులు ఇబ్బందులకు గురౌతున్నారు. పంచాయతీ సర్పంచ్ స్పందించి NREGS నిధులు మంజూరు చేసి రోడ్డు ని నిర్మించాలని కోరుకుంటున్నారు. గిరిజన ఉద్యోగులు గిరిజన గిరజనేతర ప్రజా ప్రతినిధులు గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని గిరిజన పూజారి సింహాలు మరియు నిర్వాహకుడు రూడిజన్న శ్రీను కోరుతున్నారు.

స్కూలుకు పంపే భాద్యత తల్లిదండ్రులదే చదివించే భాద్యత జగనన్నదే

పాచిపెంట, (విశాఖ సమాచారమ్): విద్యార్థుల చదువుల బాధ్యత మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే తీసుకుంటుందని డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర పునరుద్ఘాటించారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురువారం మండల విద్యాశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క భారతదేశమే కాకుండా యావత్ ప్రపంచ దేశాలు ఆంధ్ర రాష్ట్రం వైపు దృష్టి సారించాయని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థుల చదువు నిమిత్తం మునిపెన్నడు చవిమడని చరిత్రను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరగి రాశారన్నారు. పేద ప్రజల ఆలనా పాలన వారి సౌకర్యాలు పట్ల చిత్తశుద్ధితో పనిచేసిన దాఖలాలు ముందు ఎన్నడూ కనిపించలేదు అన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి సుమారు 58 వేల కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఖర్చు చేశారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన హితవు పలికారు. కార్పొరేటు కళాశాలలకు పాఠశాలలకు పేద విద్యార్థులు తీసిపోరని రుజువు చేస్తూ చదువుల విప్లవానికి మార్గం తెరిచారన్నారు. ప్రస్తుతం కంప్యూటర్ విప్లవం విస్తరించిన నేపథ్యంలో పేద విద్యార్థులను కంప్యూటర్ మేధావులుగా తీర్చి దిద్దాలన్న ఆలోచన ఆయన ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు. అమ్మ ఒడి, వసతి దీవెన, విద్య దీవెన పథకాలతో ఇటు తల్లిదండ్రులు అటు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రగిలింప చేశారని గుర్తు చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతూ ఉంటే పేదల తలరాతలు మారిపోతాయన్నారు.

నేడు పార్వతీపురంలో జరగనున్న నియోజవర్గ స్థాయి విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఇటీవలనే నియోజకవర్గంలో గల పరిధిలో కన్వీనర్ల నియామకం చేపట్టిన అనంతరం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం రేపు మధ్యాహ్నం రెండు గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాష్ట్ర మంత్రి వర్యులు ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మంత్రి సత్యనారాయణ అధ్యక్షతన రాష్ట్ర డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఉమ్మడి జిల్లాలో జడ్పీ చైర్మన్ మద్య శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శోభా హైమావతి సమక్షంలో నియోజకవర్గంలో గల మొత్తం 76 సచివాలయాల కన్వీనర్లు వాలంటీర్లు గృహ సారథులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అందరితో కలిసి స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్క సచివాలయం పరిధిలో గల ఆయా గ్రామాల నుంచి తప్పనిసరిగా సమయానికి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అందుకు ప్రతి గ్రామం సర్పంచులు ఎంపీటీసీలు మరియు కన్వీనర్లు, అలానే వార్డు సచివాలయంలో పరిధిలో కౌన్సిలర్లు అందరూ కలిసి కోఆర్డినేషన్ చేసుకొని భారీ సంఖ్యలో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఈరోజు ఉదయం పార్వతిపురం మండల అభివృద్ధి కార్యాలయంలోనూ అలానే పురపాలక సంఘం కార్యాలయంలో ప్రజాప్రతినిధులు మరియు సచివాలయం ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆదేశించడం జరిగినది. ఎంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ఏ ఒక్కరు కూడా గైహాజరు కాకుండా ముందస్తుగానే అవి ఏర్పాట్లు చేసుకొని ప్రతి ఒక్కరు సమయానికి విచ్చేయాలని అదేవిధంగా ఎవరికి కేటాయించిన సీట్లలో వారు మాత్రమే కూర్చోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు పార్వతీపురం మండలం జడ్పిటిసి సభ్యులు బలగ రేవతమ్మ, ఎంపీపీ మజ్జి స్వాభారాణి, ఏఎంసీ చైర్ పర్సన్ ఎం భాగ్యశ్రీ, ఎంపీడీవో పార్వతీపురం మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, మున్సిపల్ కమిషనర్ రామప్పల నాయుడు, వీరి గ్రామాల సర్పంచులు ఎంపీటిసి సభ్యులు వార్డు కౌన్సిలర్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు, సచివాలయాలు ఉద్యోగులు, ఇతర ప్రజాప్రతిని తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ ఫీల్డ్ కాలనీ పట్టాదారులకు న్యాయం చేయండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పట్టణ సమీపంలోని గోపాలపురం గ్రామ రహదారిలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ కాలనీ పట్టాదారులకు న్యాయం చేయాలని జనసేన పార్టీ జిల్లా నాయకులు వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు పార్వతీపురం తహసిల్దార్ శివన్నారాయణ కోరారు. గురువారం తహసిల్దార్ శివన్నారాయణను కలిసి గ్రీన్ ఫీల్డ్ కాలనీలో పట్టాలు పొంది పేదరికం వల్ల ఇల్లు కట్టుకోలేని వారి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2007లో గ్రీన్ఫీల్డ్ కాలనీలో పేద పట్టణానికి చెందిన కొంతమంది పేదలకు ఇళ్లపట్టాలి ఇచ్చారన్నారు. అందులో కొంతమంది పేదరికం వలన కట్టుకోలేకపోయారని, కొంతమంది పునాదుల వరకు కట్టి ఇంటి నిర్మాణం చేపట్టలేకపోయారన్నారు. ప్రస్తుతం ఇల్లు కట్టలేని వారి స్థలాల్లో కొత్త లబ్ధిదారులకు పట్టాలిచ్చే ప్రయత్నం చేయటం సరికాదన్నారు. పేదరికంతో ఇల్లు కట్టలేని పేదలకు సహాయం చేయాలని, అంతేగాని ఉన్నది లాక్కోవడం సరికాదన్నారు. అంతేకాకుండా కనీసం నోటీసు ఇవ్వకుండా పట్టా క్యాన్సిల్ చేయకుండా వారి అనుమతి తీసుకోకుండా ఇలా చేయటం సరికాదన్నారు. కొంతమంది సిబ్బంది లబ్ధిదారు పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తక్షణమే వారి స్థలాలు వారికి అప్పగించాలని కోరారు.ఈ సందర్భంగా తాసిల్దార్ శివన్నారాయణ మాట్లాడుతూ అటువంటివి 15 వరకు తమ దృష్టికి వచ్చాయని వాటిపై దర్యాప్తు చేయించి నిక్కచ్చిగా ఉన్న వాటికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. లబ్ధిదారులకు అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ఫీల్డ్ కాలనీలో పట్టాదారులు పలువురు పాల్గొన్నారు.

యూజీసీ-నెట్ పరీక్ష షెడ్యూల్ ఖరారు: ఫిబ్రవరి 21 నుంచి మార్చి 10 వరకు

న్యూఢిల్లీ: యూజీసీ-నెట్ డిసెంబర్ 2022 పరీక్షకు షెడ్యూల్ విడుదలైంది. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీ పడేందుకు ఉపయోగపడే ఈ పరీక్షను ఫిబ్రవరి 21 నుంచి మార్చి 10 వరకు నిర్వహించనున్నట్లు యూజీసీ చైర్మన్ మామిడాల జగదీష్ కుమార్ వెల్లడించారు.

మొత్తం 83 సబ్జెక్టులకు నిర్వహించే కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహణ బాధ్యతను జాతీయ పరీక్షల మండలి(ఎన్టీఏ)కి అప్పగించినట్లు

ఆయన తెలిపారు. ఈ పరీక్షకు డిసెంబర్ 29 నుంచి జనవరి 17 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.

ఈ పరీక్ష ఫిబ్రవరి 21 నుంచి మార్చి 10 వరకు జరగనుందని జగదీష్ కుమార్ తెలిపారు. అభ్యర్థులందరికీ ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఏటా ఈ పరీక్షను రెండు సార్లు నిర్వహిస్తుంటారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు విద్యార్థుల అనుకూలతను నిర్ణయించడానికి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) ఫిబ్రవరి 2023 నుంచి మార్చి 2023 వరకు నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)ని నిర్వహిస్తుంది. ఎన్టీఏ ఫిబ్రవరి 23, 2023 నుంచి మార్చి 10, 2023 వరకు నెట్ కోసం పరీక్షను నిర్వహించడానికి సిద్ధంగా ఉంది. అధికారిక నోటీసు ప్రకారం, నెట్ పరీక్ష కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సిబిటి) మోడ్‌లో నిర్వహించబడుతుంది.

581 మందికి కొత్త పెన్షన్ మంజూరు. ఎంపీడీవో సీతయ్య

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): మరో 581 మందికి కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని ఎంపీడీవో లాలం సీతయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా మంజూరైన పెన్షన్లను జనవరి నెల నుంచి అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గతంలో అర్హులై ఉండి తమకు పెన్షన్ రావట్లేదని

దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారందరికీ పెన్షన్ మంజూరు అయ్యాయని, అదేవిధంగా మండలంలో ప్రస్తుతం పెన్షన్ పొందుతున్న వారిలో పెన్షన్ రద్దు చేయడం జరిగిందని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ఆయన తెలిపారు.

ఎంఎస్ఎంఈ సంబంధించి పరిశ్రమలకు 1.71 కోట్లు మంజూరు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమలకు సంబంధించి 22 దరఖాస్తులకు వివిధ పరిశ్రమల ప్రోత్సాహకాల కింద రూ. 1.71 కోట్లు మంజూరు చేయడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. బుధవారం సాయంత్రం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా, పరిశ్రమలు, ఎపిఐఐసి, గ్రౌండ్ వాటర్, ట్రాన్స్ పోర్టు, అగ్నిమాపక, పంచాయతీ, ఫ్యాక్టరీస్, ట్రాన్స్ కో, లీడ్ బ్యాంకు, పాల్యూషన్ తదితర శాఖలతో కలిసి జిల్లాస్థాయి పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గత నెల జరిగిన సమావేశంలో తీర్మానించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలపై కమిటీ తొలుత చర్చించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు ఏక గవాక్ష విధానంలో వచ్చిన 30 దరఖాస్తులలో 20 దరఖాస్తులను కమిటీ ఆమోదించడం జరిగిందన్నారు. ఇందులో 10 దరఖాస్తులు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టరు తెలిపారు. అదేవిధంగా ఎంఎస్ఎంఈ లకు సంబంధించి 22 దరఖాస్తులు గాను 1.71 కోట్ల రూపాయలు మంజూరు చేయగా ఇందులో జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ. 93.02 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న 59 పరిశ్రమల్లో తొలి దశ భద్రతా ప్రమాణాల తనిఖీలు పూర్తి చేయడం జరిగిందని కలెక్టరు తెలిపారు. జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం టి.మురళి, ఏడీ కె.కృష్ణారావు, ఎపిఐఐసి జెడ్ఎం బి.హరిధర్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జే.రంగలక్ష్మిదేవి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి.రాధాకృష్ణ, ఎల్డీఎం సీహెచ్ఎస్వీ.ప్రసాదు, పాల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ ఎన్. అశోక్, డీపీవో ఆర్. విక్టర్, ట్రాన్స్ పోర్ట్ అధికారి పీవి.సాయి ప్రసాద్, అగ్నిమాపక, గ్రౌండ్ వాటర్, ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అధికారులు, ఎస్సీ ఎస్టీ ఇండస్ట్రీస్ ప్రతినిధులు ఇతర అధికారులు హాజరయ్యారు.

జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన కాకినాడ విద్యార్థులు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ తరపు నుంచి కాకినాడకు చెందిన 14 మంది చిన్నారులు ఇటీవల జాతీయ స్థాయి (నేషనల్,) పోటీల్లో బెంగళూరులో జరిగిన పోటీల్లో పాల్గొని నాలుగు పతకాలు సొంతం చేసుకున్నారు. ఒక గోల్డ్ మెడల్ ,ఒక సిల్వర్ మెడల్, రెండు బ్రాంజ్ మెడల్ సొంతం చేసుకున్నారు.

ఈ సందర్భంగా కోచ్ ఈశ్వర్ కుమార్ పేరెంట్స్ అలానే పిల్లలు అందరూ గౌరవనీయులైన కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కలెక్టర్ గారు చిన్నారులకు అభినందనలు తెలిపారు.

పిల్లలతో పాటు ముఖ్య అతిథిగా రాజ్ గోపాల్, దొరస్వామి, రమేష్ పాల్గొన్నారు.

ఉపాధి లేని మత్స్యకారులకు సహకారం అందిస్తాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ కంటైనర్ టెర్మినల్ కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులకు 2002 సంవత్సరంలో అప్పటి కలెక్టర్ ఉత్తర్వులు ప్రకారం 543 కుటుంబాలకు 25,000 రూపాయలు చొప్పున మొత్తం 1,35,75,000 చెల్లింపులు జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. విశాఖ కంటైనర్ టెర్మినల్ నిర్మాణ సమయంలో భూములు కోల్పోయిన మత్స్యకారులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో అందరు మత్స్యకార సంఘాలతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం కలెక్టర్ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002 లోఉత్తర్వులు ప్రకారం అందరికీ చెల్లింపులు జరిగినట్లు కలెక్టర్ తెలిపారు.

ఎవరికైనా ఇల్లు లేకపోయినట్లయితే జగనన్న ఇండ్ల స్కీం లో సుమారు 7 నుంచి 8 లక్షల విలువ గల ఇంటిని మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా మత్స్యకార ప్రజల అభివృద్ధికి సంబంధించి పెళ్లి మండపాలు , సామాజిక భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా ఉద్యోగాలకు సంబంధించి విసిటిపిఎల్ లో ఎటువంటి ఖాళీలు ఉన్నా అర్హతను బట్టి నింపుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉపాధి లేని మత్స్యకారులను అదుకునేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యకార అధికారిణి ని ఆదేశించారు . వేటకు సంబంధించి సహకారం అందించాలన్నారు .అర్హత కలిగి ప్రభుత్వ పథకాలు అందనట్లైతే తెలపాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ , మత్స్యకార సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఓడముతిల పెంటయ్య, వివిధ మత్స్యకార సంఘ నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్ లు అందజేసిన వైస్ ఎంపీపీ

పరవాడ, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ట్యాబ్ లు పంపిణీ కార్యక్రమం పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆదేశాలు మేరకు మండలంలో ధర్మాయుడుపేట జడ్పీ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర రావు మరియు పరవాడ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోన రామారావు గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు , రావాడ వైస్ఎఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కావలి వాసు, దాసరి వెంకట రమణ , ధర్మరాయుడుపేట జడ్పీ హైస్కూల్ చైర్మన్ గొల్లగాని బాబురావు , ఎలిమెంటరీ స్కూల్ చైర్మన్ జమ్మల అశోక్ , రావాడ ఆర్కిలే చైర్మన్ కె వి అప్పలరాజు , తోట పవన్ కుమార్ , కొలగాని సాంబా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ చలన చిత్ర నటులు, స్టేజి స్టార్ వేమూరి గగ్గయ్య వర్ధంతి (డిసెంబర్ 30)

వేమూరి గగ్గయ్య మొదటి తరానికి చెందిన తెలుగు సినిమా నటులు . ప్రతినాయక పాత్రల్లో నటనకు వేమూరి గగ్గయ్య పేరుపొందారు . సినిమాలలో రాక ముందు ప్రసిద్ధి చెందిన రంగస్థల నటుడైన గగ్గయ్య క్రూర పాత్రలకు పెట్టింది పేరు. సావిత్రి (1933) సినిమాతో రంగప్రవేశం చేసి శ్రీకృష్ణలీలలు, ద్రౌపదీ వస్త్రాపహరణం తదితర సినిమాల్లో ప్రతినాయక పాత్రలు ధరించి ప్రసిద్ధి పొందారు . గగ్గయ్య కంఠం, ప్రతినాయక పాత్రల్లో నటన తెలుగు ప్రేక్షకులపై గాఢమైన ముద్రవేసింది. ఈయన 15 ఆగష్టు 1895 తేదీన గుంటూరు జిల్లా వేమూరులో జన్మించారు . ఈయన చిన్నతనంలో సంగీత సాధనతో మొదలైన కళాభిమానం - నటనవైపు తిరిగింది. తానుగా నటనను అభ్యసించి, ధాటిగా పెద్ద శ్రుతితో పద్యాలు ఆలపించడంలో దిట్ట అనిపించుకుని సురభివారి నాటకాల్లో పాత్రలు ధరించడంతో నటజీవితం ఆరంభించాడు గగ్గయ్య. నాటకాలతో ఊళ్లు, దేశాలు తిరిగాడు. ఒక్క రంగూన్‌లోనే పదిమాసాలపాటు ఉండి నాటకాలు ప్రదర్శించారు .

తర్వాత తెనాలి వచ్చి ఫన్నుకంపెనీ అనే నాటక సంస్థలో చేరి పాత్రధారణ చేశారు . మైలవరం కంపెనీ మహానందరెడ్డి బృందం గగ్గయ్య నటనాశక్తిని గుర్తించి బాగా వినియోగించుకున్నాయి. నాటకాల్లో నటిస్తున్నా సాధన మానలేదు. కంఠానికి పదునుపట్టి, తారాస్థాయిలో పద్యం చదవడం అలవాటు చేసుకున్నాడు. మైకులూ, స్పీకర్లూ అన్నవి ఎరగని రోజులు గనక, పాత్రధారులందరూ గట్టిగా పద్యాలు చదవడం, సంభాషణలు చెప్పడం ఉండేది. అటువంటి రోజుల్లోనూ నటులందరిలో నూ గగ్గయ్య గాత్రం మాత్రం ఎంత దూరానికో వినిపించేది. ప్రతినాయక పాత్ర అభినయించడం ఆరంభించిన దగ్గర్నుంచి ఆ పాత్రధారణకు అతనే సాటి అన్న పేరు తెచ్చుకున్నాడు. యముడుగానో, కంసుడుగానో, అతను రంగప్రవేశం చెయ్యడంతోటే ప్రేక్షకులు కరతాళధ్వనులు చేసేవారు.

ఖంగుమనే కంఠంతో, ప్రతి అక్షరాన్నీ సుస్పష్టంగా పలుకుతూ, రాగ భావ యుక్తంగా పాడి వన్స్‌మోర్‌లు కొట్టించుకునేవాడు గగ్గయ్య. అతనిది పెద్ద శరీరం కాదు, కాని పాత్రలో గంభీరాకృతితో 'పర్వతప్రమాణం'లో కనిపించేవాడు. కళ్లు పెద్దవి, పాత్రలో కణకణలాడుతున్న చింతనిప్పుల్లా కనిపించేవి. అందుకనే అందరూ ముందు వరుసల్లో కూర్చుని గగ్గయ్య నాటకాలు చూడాలని చెప్పుకునేవారు. నాటకంలో ఎవరున్నా లేకపోయినా, గగ్గయ్య వున్నాడని తెలిస్తే చాలు గ్రామాలనుంచి ప్రజలు బళ్లమీద తరలివచ్చేవారని, నాటకాల్లో నటిస్తున్నప్పుడే అతనికి "స్టేజిస్టార్"గా గుర్తింపు వుండేదనీ చెబుతారు. ఈస్టిండియావారి సావిత్రి (1933)లో యమధర్మరాజు పాత్రతో గగ్గయ్య సినిమారంగప్రవేశం జరిగింది. అతను సావిత్రి నాటకంలో యముడి పాత్ర సమర్థంగా పోషించడంతో సినిమాల్లోకి తీసుకున్నారు. ఆ చిత్రంలోని "పో బాల పామ్మికన్, ఈ మృగారణ్యమున రావలదు, రా తగదు, రాచనడు పో బాల పామ్మికన్" అని లయబద్ధంగా మాటలు విరుస్తూ విసుర్తూ తీవ్ర కంఠంతో సావిత్రి పాత్రని ఉద్దేశిస్తూ పాడిన పాటకి - ప్రేక్షకులు లయబద్ధంగా చప్పట్లు కొట్టి వెర్రెత్తిపోయారు. అది సినిమా అని తెలిసినా, ఆయన చదివిన పద్యాలకి 'వన్స్‌మోర్'లు కొట్టారు. ఆ చిత్రం తొలి తెలుగు చిత్రం భక్తప్రహ్లాద (1931) కంటే విజయవంతం అయింది.

శ్రీకృష్ణలీలలు (1935)లో కంసుడి పాత్ర ఇంకా ఆకర్షించింది. "ధిక్కారమును సైతునా కుటిలజనధిక్కారము సైతునా" అని కంసుడి క్రోధకంఠంతో పాడిన పాటను ప్రజలు పాడుకునేవారు. ద్రౌపదీ వస్త్రాపహరణం (1936)లో శకుపాలుడుగా ఆయన "స్నానంబు సలుపు లేజవరాండ్ర చీరెలు కాజేసినందుకా" అని చదివిన పద్యాలూ, చెప్పిన సంభాషణలూ ఆ సినిమాలు చూసినవారందరికీ గుర్తుండిపోయాయి. సతీ తులసి (1936)లో జలంధరుడు, భక్త మార్కండేయ (1936)లో యముడు, జరాసంధ (1938)లో జరాసంధుడు, మైరావణ (1940)లో మైరావణుడు, దక్షయజ్ఞం (1941)లో దక్షుడు, భక్తప్రహ్లాద (1942) లో హిరణ్యకశిపుడు వంటి పాత్రల్లో నటించాడు.

అక్కినేని నాగేశ్వరరావు కథానాయకుడిగా తొలిచిత్రం సీతారామ జననం (1944)లో గగ్గయ్య రెండు పాత్రలు ధరించాడు - రావణుడూ, పరశురాముడూ. నాటకాల్లో నటిస్తున్నప్పుడే అతని పద్యాల్ని, పదాల్ని గ్రామఫోను కంపెనీలు రికార్డు చేసి, వరివిగా అమ్మి వివరీతంగా సొమ్ముచేసుకున్నాయి. సినిమాల్లోకి వచ్చిన తర్వాత కూడా - అవే సినిమా పాటలు మళ్లీ రికార్డులుగా వస్తే అవీ అలాగే ఆకర్షించాయి. మొదట్లో ఆయన హరికథలు కూడా చెప్పేవారు , సినిమా నటుడైన తర్వాత కూడా చెప్పడం కొనసాగించారు . వీరు 1955 డిసెంబర్ 30 న మరణించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

2022 యేడాది కన్నుమూసిన తెలుగు సినీ ప్రముఖులు

2022 తెలుగు సినీ ఇండస్ట్రీకి కలిసి రాలేదనే చెప్పాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఎన్టీఆర్, అక్కినేని తర్వాత టాప్ హీరోలుగా రాణించిన సూపర్ స్టార్ కృష్ణ, రెబల్ స్టార్ కృష్ణంరాజు నెలల వ్యవధిలోనే కన్నుమూయడం టాలీవుడ్‌కు కోలుకోలేని దెబ్బ అని చెప్పాలి. ఈ యేడాది సూపర్ స్టార్, రెబల్ స్టార్ సహా కన్నుమూసిన సినీ ప్రముఖుల విషయానికొస్తే.

1. కృష్ణ

సూపర్ స్టార్ కృష్ణ 2022 నవంబర్ 15న కన్నుమూసారు

సూపర్ స్టార్ కృష్ణ గుంటూరు జిల్లాలోని తెనాలి సమీపానగల బుర్రుపాలెం అనే గ్రామంలోమధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. ప్రాథమిక విద్య సొంతూరులోనే పూర్తిచేసి, యస్.యస్.సి తెనాలిలోను, ఇంటర్ మీడియట్ నర్సాపూర్ లోను పూర్తిచేశారు. తరవాత ఏలూరు సి.ఆర్.ఆర్. కాలేజిలో బి.ఎస్సి పట్టా పొందారు. చదువుకునే రోజుల్లోనే నటనమీద ఆసక్తి కనబరిచిన కృష్ణ తరవాత సినీ రంగప్రవేశం చేసి 'పండితి ముండుకు', 'కులగోత్రాలు', 'పరువు-ప్రతిష్ట' వంటి చిత్రాల్లో నటించిన గుర్తింపు రాలేదు. ఆ సమయంలో ఆదుర్తి సుబ్బారావు గారు కొత్తవాళ్ళతో నిర్మిస్తున్న 'తేనెమనసులు' ప్రకటన చూసి ప్రయత్నించి, ఎంతో పోటీని తట్టుకుని సినిమాలో ముఖ్య భూమికను పోషించారు. ఆ సినిమా హిట్‌అవటంతో ఆదుర్తి అదే తారాగణంతో 'కన్నెమనసులు' ప్రారంభించగా, అదే సమయంలో కృష్ణ కు దుండి 'గూడచారి 116 ' లో అవకాశం దక్కింది. 'కన్నె మనసులు' పారాజయంపాలైనా గూడచారి 116 విజయంతో యాక్షన్ హీరోగా స్థిరపడ్డారు.

ఆ తరవాత చిన్న ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ దాదాపు 350 చిత్రాలలో నటించారు. హీరోగా ఒక సంవత్సర కాలంలో అత్యధిక సినిమాలు విడుదల అయిన రికార్డు ఇప్పటికి కృష్ణ పేరిటే ఉండటం విశేషం. నిర్మాతల హీరోగా కీర్తిగడించిన కృష్ణ తెలుగు సినిమా పరిశ్రమకు ఎక్కువ 'తొలి' లు అందించిన వ్యక్తిగా నిలిచిపోయారు. తొలి సికైట్ ఏజెంట్, తొలి కౌ బాయ్, తొలి సినిమా స్కోప్, తొలి 70 ఎమ్.ఎమ్. ఇలా అన్ని కృష్ణపేరిటే ఉండటం విశేషం.

కృష్ణ తదుపరి కాలంలో పద్మాలయ స్టూడియోస్ నిర్మించి మోసగాళ్ళకు మోసగాడు, పాడిపంటలు, అల్లూరి సీతారామరాజు వంటి చిత్రాలతోపాటు పలు హిందీ సినిమాలను కూడా నిర్మించారు. దర్శకుడిగా సింహాసనం, కొడుకు దిద్దిన కాపురం, నాగాస్త్రం వంటి చిత్రాలను రూపొందించారు. దాదాపు 350 చిత్రాలలో నటించిన కృష్ణ 100 వ చిత్రం ' అల్లూరి సీతారామరాజు', 200 వ చిత్రం 'ఈనాడు', 300 వ చిత్రం తెలుగు వీర లేవరా.

సూపర్ స్టార్ కృష్ణ (81), 2022 నవంబర్ 13 (ఆదివారం) రాత్రి గుండెపోటుకు గురై హైదరాబాద్‌లోని ప్రముఖ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ 2022 నవంబర్ 15 (మంగళవారం) తెల్లవారుజామున కన్నుమూశారు.తెలుగులో తొలి జేమ్స్‌బాండ్ సినిమా (గూఢచారి 116), తొలి కౌబాయ్ సినిమా (మోసగాళ్ళకు మోసగాడు), తొలి ఫుల్‌స్కోప్ సినిమా (అల్లూరి సీతారామరాజు), తొలి 70 ఎంఎం సినిమా (సింహాసనం) వంటివి సూపర్ స్టార్ కృష్ణ సినిమాలే.. అంతేకాదు కృష్ణ ఒకానొక సమయంలో రోజుకి మూడు షిఫ్ట్ ల చొప్పున పని చేస్తూ.. ఏడాదికి 10 సినిమాలను పూర్తి చేశారు. అంటే 1964 నుంచి 1995 వరకు కృష్ణ సగటున పదేళ్ళకు వంద సినిమాల్లో నటించారు. అంటే ఏడాదికి 10 సినిమాల చొప్పున 300 సినిమాలు పూర్తి చేశారు. కృష్ణ ఒకే ఏడాది 17 సినిమాలను విడుదల చేసి రికార్డు సృష్టించాడు. 1972లో కృష్ణ హీరోగా నటించిన 17 సినిమాలు విడుదలయ్యాయి.

2. కృష్ణంరాజు



రెబల్ స్టార్ కృష్ణంరాజు సెప్టెంబర్ 11న తుది శ్వాస విడిచిరు

కృష్ణంరాజు 20 జనవరి 1940లో జన్మించారు. చదువు పూర్తయిన తర్వాత కొన్నాళ్లపాటు జర్నలిస్టుగా పనిచేశారు. ఆ తర్వాత సినీ రంగంలో అడుగుపెట్టారు. 1966లో వచ్చిన 'చిలకా గోరింక' ఆయన తొలి సినిమా. హీరోగా చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టినప్పటికీ విలన్‌గానూ నటించారు. 'అవే కళ్లు' సినిమాలో విలన్‌గా చేశారు. 1977, 1984లో నంది అవార్డులు గెలుచుకున్నారు. 1986లో వచ్చిన 'తాండ్ర పాపారాయుడు' సినిమాకు ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్నారు.

2006లో ఫిల్మ్‌ఫేర్ దక్షిణాది జీవిత సాఫల్య పురస్కారాన్ని పొందారు. భక్త కన్నప్ప, బొబ్బిలి బ్రహ్మన్న వంటి సినిమాలు ఆయనకు ఎనలేని పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి. దబన్సు దశాబ్దాల కెరియర్‌లో బుద్ధిమంతుడు, మనుషులు మారాలి, పెళ్లి కూతురు, మహ్మద్ బిన్ తుగ్లక్, హంతకులు దేవాంతకులు, నీతి నియమాలు, తల్లికొడుకులు, రారాజు, త్రిశూలం, రంగూన్ రౌడీ, మన ఊరి పాండవులు, కటకటాల రుద్రయ్య, సతీసావిత్రి, పల్నాటి పౌరుషం, తాతామనవడు, టూటౌన్ రౌడీ తదితర 187 సినిమాల్లో నటించారు. సాంఘిక, పౌరాణిక, జానపద సినిమాల్లోనూ సత్తా చాటారు. గోపీకృష్ణ మూవీస్ పతాకం పేరుతో నిర్మాణ సంస్థను స్థాపించి పలు సినిమాలు నిర్మించారు.

జీవన తరంగాలు' సినిమాతో హీరోగా తన స్థానాన్ని పదిలపరుచుకున్నారు. కృష్ణంరాజు నటించిన ఎన్నో సినిమాలు బాక్సాఫీస్ దగ్గర సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. దీంతో కృష్ణంరాజుకు తిరుగులేకుండా పోయింది. 1977లో కే.రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన 'అమరదీపం' కృష్ణంరాజు కెరీర్ లో బెస్ట్ మూవీ గా నిలిచింది. ఈ సినిమాకు గాను బెస్ట్ యాక్టర్ గా ఫిల్మ్ ఫేర్ అవార్డుతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నందిఅవార్డునూ అందుకున్నారు.

కృష్ణం రాజు నటించిన సినిమాల్లో బొబ్బిలి బ్రహ్మన్న, తాండ్ర పాపారాయుడు, త్రిశూలం, ధర్మాత్ముడు, కటకటాల రుద్రయ్య, మనవూరిపాండవులులాంటి సినిమాలు బాగా పేరు తీసుకొచ్చిన సినిమాలు. కటకటాల రుద్రయ్య, మనవూరిపాండవులు పదిరోజుల గ్యాప్ లోనే రిలీజ్ అయ్యి సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. దీంతో ఇలా బ్యాక్ టు బ్యాక్ సూపర్ హిట్స్ అందుకున్న హీరోగా అరుదైన ఫీట్ సాధించారు. కటకటాల రుద్రయ్య అప్పట్లోనే రూ. 75 లక్షల గ్రాస్ ను వసూల్ చేసి ఇండస్ట్రీలో రికార్డ్ క్రియేట్ చేసింది.

సాంఘిక చిత్రాలే కాకుండా భక్తి రస చిత్రాలు, పౌరాణిక చిత్రాలలో నటించి అభిమానులను, ప్రేక్షకులను తన పర్ఫార్మెన్స్ తో అకట్టుకున్నారు. విశ్వనాథ్ దర్శకుడు సినిమాలో శ్రీకృష్ణ దేవరాయలుగా, కురుక్షేత్రంలో కర్ణుడుగా, శ్రీ వినాయక విజయంలో శివుడుగా, భక్త కన్నప్ప సినిమాలో శివ భక్తుడుగా మెప్పించాడు. బాపు దర్శకత్వంలో వచ్చిన భక్త కన్నప్ప సినిమా సూపర్ డూపర్ హిట్ అయ్యి కృష్ణంరాజు కెరీర్ లోనే మరో బెస్ట్ మూవీగా నిలిచింది.

సోలో హీరోగానే కాకుండా కృష్ణంరాజు మల్టీ స్టారర్ చిత్రాలతో కూడా అలరించారు. సూపర్ స్టార్ కృష్ణతో యుద్ధం, రాజ మహల్, కోబాన్ బాబుతో ఇద్దరూ ఇద్దరే, చిరంజీవితో ప్రేమ తరంగాలు, మనవూరి పాండవులు, మోహన్ బాబుతో తరుగుబాటులాంటి మల్టీ స్టారర్ సినిమాల్లోనూ నటించి మెప్పించారు.

గోపీ కృష్ణ మూవీస్ బ్యానర్ లోనే భక్త కన్నప్ప, అమర దీపం, బొబ్బిలి బ్రహ్మన్న, తాండ్ర పాపా రాయుడు లాంటి సూపర్ డూపర్ చిత్రాలు వచ్చాయి..బొబ్బిలి బ్రహ్మన్నలో తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయంతో అకట్టుకుంటే, అమరదీపం సినిమాతో నటుడుగా అవార్డు అందుకున్నారు. మంచి కథ, కథనాలతో వినసొంపైన సంగీతంతో ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండే సినిమాలను అందించిన ఘనత సాధించిన గోపీకృష్ణ బ్యానర్‌కే దక్కుతుంది. ఈయన ఎక్కువ దాసరి నారాయణ రావు దర్శకత్వంలో చేసిన చిత్రాలు ఈయనకు పేరు తీసుకొచ్చాయి.

3. తాటినేని రామ రావు

తాతినేని రామారావు ఏప్రిల్ 20న తుదిశ్వాస విడిచారు

4. - బాలయ్య

టాలీవుడ్ సీనియర్ నటుడు బాలయ్య ఏప్రిల్ 9 కన్నుమూశారు

5. - దర్శకుడు శరత్

దర్శకుడు శరత్ ఏప్రిల్ 1 సినీయర్ కన్నుమూసారు

6. - కందికొండ యాదగిరి: కందికొండ యాదగిరి మార్చి 12న కన్నుమూసారు

7. - మ్యూజిక్ డైరెక్టర్ ఈశ్వర్ రావు: మ్యూజిక్ డైరెక్టర్ ఈశ్వర్ రావు మార్చి 12 న అనారోగ్యంతో కన్నుమూసారు

8. - కొంచాడ శ్రీనివాస్

కొంచాడ శ్రీనివాస్ జనవరి 19 అనారోగ్య సమస్యల కారణంగా కన్నుమూసారు

9. రమేష్ బాబు

టాలీవుడ్ సూపర్ స్టార్ కృష్ణ తనయుడు మరో సూపర్ స్టార్ మహేష్ బాబు సోదరుడు నటుడు రమేష్ బాబు (56) జనవరి 8న అనారోగ్యంతో కన్నుమూశారు.

10. - దర్శకుడు పి.చంద్రశేఖర్ రెడ్డి.

ప్రముఖ సినీ దర్శకుడు పి.చంద్రశేఖర్ రెడ్డి. జనవరి 3 చెన్నైలో మృతి చెందారు

11. కైకాల సత్యనారాయణ

అనారోగ్యంతో బాధపడుతున్న కైకాల సత్యనారాయణ(87) 23/12/2022 న ఫిలింనగర్‌లోని తన నివాసంలో తెల్లవారుజామున 4 గంటలకు తుదిశ్వాస విడిచారు.

12. చలపతిరావు (78) 25/12/2022

గుండెపోటుతో చలపతిరావు టాలీవుడ్‌లో యాభై ఏళ్లకు పైగానే తనదైన విలక్షణ నటనతో ప్రేక్షకులను అలరించిన దిగ్గజ నటుడు చలపతిరావు.. గుండెపోటు కారణంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో మరణించారు.

చలపతి రావు కృష్ణా జిల్లా పామర్రు మండలంలోని బల్లిపర్రు లో మణియ్య, నియ్యమ్మ దంపతులకు 1944 మే 8 న జన్మించారు.

.విలనీతో పాటు అద్భుత హాస్యాన్ని పండించగల చతురుడు చలపతిరావు. దాదాపు 600కు పైగా చిత్రాల్లో విభిన్న పాత్రల్లో నటించిన చలపతిరావు 90లలో విలన్ గా రాణించారు. 6 దశాబ్దాల తన సుదీర్ఘ సినిమా కెరీర్ లో 1500 పైగా చిత్రాల్లో విభిన్న, పలు రకాల పాత్రలు పోషిస్తూ తన అమూల్యమైన జీవితాన్ని సినిమా పరిశ్రమ కే అంకితం చేశారు. ఇటీవల పలు బ్లాక్ బస్టర్ చిత్రాల్లో ఎన్నో నహాయక పాత్రలతోను మెప్పించారు. అన్నగారు ఎన్టీఆర్ అండదండలతో ఆయన పరిశ్రమలో నటుడిగా ఎదిగారు. చలపతిరావు స్వస్థలం ఆంధ్ర ప్రదేశ్ ..

పేలు పట్టణాలలో నలభై వేల గృహాలు గృహప్రవేశానికి సిద్ధం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పలు పట్టణాలలో నలభై వేల గృహాలు గృహప్రవేశం జరుగుతున్నట్లు రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు.పర్యటనలో భాగంగా ఏ.పి.టిడ్కో రాష్ట్ర కార్యాలయంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.శ్రీధర్ (ఐ.ఏ.ఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటు వంటి బోర్డ్ మీటింగ్ లో పాల్గొన్నారు.ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధి కొరకు రాష్ట్ర స్థాయిలో అన్ని కార్పొరేషన్లు, మునిసిపాలిటి లలో ప్రాజెక్ట్ అమలు, త్వరిత గతిన లబ్ధిదారులకు గృహాల అందజేత, లబ్ధిదారులకు ఇంకనూ బ్యాంక్ ల ద్వారా కల్పించవలసిన ఋణ సదుపాయము బ్యాంక్ ల ద్వారా ఋణాల మంజూరులో ప్రస్తుతము ఉన్నటువంటి ఇబ్బందులు వాటిని అధిగ మించేందుకు తీసుకోవలసిన చర్యలు మరియు పలు పాలనాపరమైన కీలక నిర్ణయాలను తీసుకొని వాటిని బోర్డ్ సభ్యుల యొక్క ఆమోదము మేరకు వాటి అమలుకు కావాల్సిన చర్యల కొరకు చర్చించడం ప్రభుత్వ సూచనలు మేరకు వివిధ నగరాల్లో గృహాలను అందించే కార్యక్రమము చేపట్టుటకు తగు ప్రణాళిక తయారు చేస్తూ ఆయా జిల్లాలలో నెలలు వారీగా గృహాలను లబ్ధిదారులకు అందించే కార్యక్రమం తో రాబోయే మూడు నెలలలో పలు పట్టణాలలో సుమారుగా నలభై వేలు గృహాలు సిద్ధం చేసి అందించే కార్యక్రమం రూపొందించి బోర్డ్ సభ్యుల సమక్షంలో తీర్మానం చేయడం జరిగింది.జనవరి నెలలో నంద్యాల గుంటూరు పొన్నూరు శ్రీకాకుళం కావలి సాలూరు పట్టణాలలో సుమారుగా ఇరవై వేలు గృహాలను అందించుటకు సిద్ధం చెయ్యాలని కోరడమైనది కార్యక్రమంలో టిడ్కో ప్రధాన ఇంజనీర్ గోపాల కృష్ణ రెడ్డి ఫైనాన్స్ కార్యదర్శి అధికారులు మెప్మా ఎం డి నవరత్నాలు స్టేట్ నోడల్ ఆఫీసర్ విజయ్ కుమార్ మేనేజర్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ జనరల్ మేనేజర్ జి.హరనాథ్ బాబు టిడ్కో డైరెక్టర్లు పి.రాఘవ రావు నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం కావాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం తిరుపతిరావు పిలుపునిచ్చాను గురువారం పార్వతీపురం సుందరయ్య భవనంలో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్న విధానాల వలన రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉద్యోగులు, అనంఘటితరంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు.ప్రజలకు ఇంతటి అన్యాయం చేస్తున్న బిజెపి పట్ల రాష్ట్రంలోని వైసిపి, తెలుగుదేశం రాజీ ధోరణి ప్రదర్శించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.. జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయించే విధంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం విద్యారంగంలో చేసిన మార్పులు ఫలితంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ సర్వనాశనం కాబోతోందని అన్నారు, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ తరహాలో ఉపాధి హామీ చట్టాన్ని అమలు జరిపి కనీస వేతనం 600 రూపాయలు గ్రామీణ కార్మికులకు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యా వైద్య రంగాలను బలోపేతం చేయా లని డిమాండ్ చేశారు.ధాన్యం కొనుగోలు కు ప్రభుత్వం ఆలంబిస్తున్న విధానాన్ని సమీక్షించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని, సకాలంలో డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలన్నిటిపై భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు,కార్యదర్శి వర్గ సభ్యులు కోలక అవినాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే వేగవంతం చేయాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రీ సర్వే వేగవంతం చేయాలని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమీషనర్ జి. సాయి ప్రసాద్ ఆదేశించారు. రీ సర్వేపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమీషనర్ గురు వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విభాగాల వారీగా సిబ్బందిని నియమించాలని తద్వారా వేగవంతం కాగలదని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రీ సర్వే వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారని ఆయన వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, జిల్లా సర్వే, సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్, కలెక్టర్ కార్యాలయ విభాగాల పర్యవేక్షకులు జ్ఞాన వేణి, శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా చూడటంతో పాటు కేసుల పరిష్కారానికి రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఎస్సీ , ఎస్టీ (పి. ఓ. ఏ) యాక్ట్ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడింది .

ఈ సందర్భంగా కలెక్టర్ ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను , పెండింగుకు గల కారణాలను పోలీస్ అధికారులతో చర్చించారు. సుదీర్ఘ పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించి తెలియజేయాలన్నారు . ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ యాక్ట్ (పీఓఏ), ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ (పీసీఆర్) చట్టాల కింద నమోదైన ఎస్సీ, ఎస్టీ పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు చెల్లించే పరిహారంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది జిల్లాలో ఇప్పటివరకు 131 కేసులలో 134 మంది బాధితులకు రూ.2.44 కోట్ల పరిహారం చెల్లించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 97 కేసులు అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉండగా, 633 కేసులు పెండింగ్ ట్రయల్ దశలో ఉన్నాయన్నారు. అత్యధికంగా కుల ధృవీకరణ పత్రాలు పెండింగ్ ఉన్నాయని, కుల ధృవీకరణ పత్రాలు జారీచేసే విషయంలో ఆర్డీఓలు, తహశీల్దార్లు అలసత్వాన్ని ప్రదర్శించరాదన్నారు. పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. అర్హత కలిగి ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులు మరల సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఎమ్మెల్సీ రవీంద్రబాబు మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ , పోలీస్ అధికారులకు అవసరమైన సహకారం అందించి కేసులు ఏ స్థాయిలో పెండింగ్ ఉన్నా వాటి సమస్యను గుర్తించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ , ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కార విషయంలో పోలీస్ మరియు రెవెన్యూ శాఖ సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

కమిటీ సభ్యులు మాట్లాడుతూ సివిల్ రైట్స్ డే నిర్వహణ సక్రమంగా లేదని సరిగా నిర్వహించాలని కలెక్టర్ కు తెలిపారు . ఎస్సీ ,ఎస్టీలకు సంబంధించిన అన్ని రకాల జీవోలు సక్రమంగా అమలు చేయాలని కోరారు .

సోషల్ వెల్ఫేర్ జెడి రమణమూర్తి గత సమావేశం నుండి ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను , కేసుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ మరియు సభ్యులకు వివరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన , డిఆర్ఓ శ్రీనివాస్ మూర్తి, భీమిలి ఆర్డిఓ భాస్కర్ రెడ్డి, పలువురు ఏసీపీలు, కమిటీ సభ్యులు పీ. మల్లేశ్వరరావు, బీ. జోషఫ్, సీ.హెచ్.సత్యం , ఇతర అధికారులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణపై రాష్ట్ర ప్రభుత్వం తమ వైఖరిని వెల్లడించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రానికి సంబంధించి వివిధ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి బుధవారం ప్రధాని నరేంద్రమోడీ నివాసంలో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలను ప్రధానికి దృష్టికి సిఎం తీసుకువెళ్లారు. అయితే ఈ సమావేశంలోనూ విశాఖ ఉక్కు అంశాన్ని సిఎం ప్రస్తావించకపోవడాన్ని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది.

స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణపై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేశాం కదా అని చేతులు దులుపుకుంటే సరిపోదు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంవత్సర కాలంగా కార్మికులు, ప్రజలు ఉద్యమం చేస్తుంటే వారి అభిప్రాయాలను గౌరవించకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం సరైనదికాదు. రాష్ట్రానికి, ఉత్తరాంధ్రకు తలమానికంగా ఉన్న స్టీల్ప్లాంట్ పరిరక్షణకు, సొంత మైనింగ్ ఓర్ గనులు కేటాయించాలని, ప్లాంట్ను ప్రైవేటీకరించవద్దని ప్రధాని దృష్టికి కూడా తీసుకెళ్ళకపోవడం చూస్తుంటే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంత దాసోహం అయ్యిందో అర్థమౌతుంది. లక్ష మందికి ప్రత్యక్షం గాను, పరోక్షంగాను ఉపాధి కల్పిస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థకి వెన్నుముకగా వున్న స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని ఆపాలి. స్టీల్ప్లాంట్ పరిరక్షణకు అన్ని పార్టీలను కలుపుకొని కేంద్రంపై పోరాడి స్టీల్ప్లాంట్ను రక్షించేందుకు సిద్ధంకావాలని సిపిఎం తెలియజేస్తోంది. 32 మంది ప్రాణ త్యాగాలు, 16000 మంది ప్రజలు 22 వేల ఎకరాల భూమిని త్యాగం చేసి సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను అమ్మాలని చూస్తే సహించేదిలేదు. దేశాభివృద్ధికి ముఖ్య భూమిక పోషిస్తున్న స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిణ నిర్ణయాన్ని మోడీ ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణపై తమ స్పష్టమైన వైఖరిని వెల్లడిరచాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

ఇళ్ల నిర్మాణాల పనులు వేగం పెంచండి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఇళ్ల నిర్మాణ పనుల వేగం పెంచాలని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు, రీ సర్వే, జగనన్న స్వచ్ఛ సంకల్పం, ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతి పై మండల స్థాయి అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ, అర్బన్ రిజిస్ట్రేషన్ లు పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు గ్రౌండింగ్ లో ఉన్నవి, పనులు మొదలు కావలసినవి, ఋది దశ నిర్మాణంలో ఉన్నవి పూర్తిచేసి అప్పగించాలని అన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం క్రింద చెత్త నుండి సంపద కేంద్రాలు ఆయా దశలో ఉన్న నిర్మాణాలకు బిల్లులు వెంటనే చెల్లించాలని సంబంధిత అధికారులను సూచించారు.జిల్లా లోని పిరిపుట్టం, పెద భోగిల, మావుడి చెత్త నుండి సంపద కేంద్రాలను స్థానిక శిక్షణా కేంద్రాలుగా వినియోగించాలని అన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. రీ సర్వే లో నిర్ణక్ష చూపకుండా లక్ష్యాలను సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారి ఓ.ప్రభాకర్, జిల్లా పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా సర్వే, భూ సర్వే అధికారి కె.రాజ కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి డా,ఎస్.డి.వి.రమణ, తదితరులు, పాల్గొన్నారు.

ఏ ఒక్క అక్కా చెల్లెలు కూడా ఇల్లు లేదు అని బాధపడ కుండా ఉండాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మీకు ఇచ్చిన స్థలంలో తప్పకుండా ఇల్లు నిర్మించుకోండి - లబ్ధిదారులకు పిలుపు ఇచ్చిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు గోపాలపురం జగనన్న లేఔట్లో 201మంది పార్వతీపురం పురపాలక సంఘం లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ఇల్ల స్థలాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావుపార్వతీపురం రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో అత్యంత ప్రాధాన్యతా క్రమంలో చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం ద్వారా గూడు లేని పేద ప్రజలు ఉండరాదు అనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్రంలో ఇల్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని అందులో భాగంగానే మన పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో గల పురపాలక సంఘం పరిధిలో సుమారుగా 3,100 మంది లబ్ధిదారులకు ఇల్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు 1750 పైచిలుకు ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, అప్పట్లో ఇల్ల స్థలాలు పరిమాణం (సైజ్) మార్చడంతో ఇల్ల స్థలాలు కోల్పోయిన వారికి ఈరోజు వెంకంపేట జగనన్న లేఔట్ తో పాటు గోపాలపురం జగనన్న లేఔట్లో ఇల్ల స్థలాలు లాటరీ పద్ధతిలో పంపిణీ చేయడం జరుగుతుంది అని కావున ఇల్లు స్థలాలు పొందిన ప్రతీ ఒక్కరూ తప్పక ఇల్లు నిర్మాణం చేపట్టి పూర్తి చేసుకోవాలని, మీకు అంది వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ బి గౌరీశ్వరి, జిల్లా రెవిన్యూ అధికారిని ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్ రమాప్రభ నాయుడు, మండల రెవెన్యూ అధికారి శివన్నారాయన, హౌసింగ్ డిఈ రవి కుమార్, ఏఈ ఆనంద్, పార్టీ ప్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, సచివాలయం ఉద్యోగులు, రెవిన్యూ అధికారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మద్యం లేని కొత్త సంవత్సరాన్ని మనసారా స్వాగతం

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): మద్యపానం వ్యతిరేక ప్రచారం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక లైన్స్ క్లబ్ కళ్యాణ మండపం వద్ద కార్మిక నాయకులతో మద్యం లేని కొత్త సంవత్సరాన్ని మనసారా స్వాగతం అనే పోస్టర్ ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ కార్మికులు కార్మిక కుటుంబాలు ఆనందకరంగా ఉండాలంటే మద్యాన్ని నిషేధించాలని అన్నారు. కార్మికుల కష్టం బ్రాందీ షాపులకు కానులను కురుస్తుందని అన్నారు. మద్యపానం నిషేధం పై హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మద్యాన్ని నిషేధించాలని అన్నారు. సంక్షేమ పథకాలు వల్ల జరిగే అభివృద్ధి కన్నా మద్యాన్ని నిషేధిస్తే రాష్ట్ర అభివృద్ధి పెరుగుతుందన్నారు. అందరూ కొత్త సంవత్సరం వేళ మద్యానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు బేబి రాణి, సిఐటియు రాష్ట్ర కోశాధికారి ఏవి నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి రాజకుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేష బాబ్జి, మద్యపానం వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు డాక్టర్ ఎస్ సూరినారాయణ, వి ఎస్ రెడ్డి, కరుణ రాజు తదితరులు పాల్గొన్నారు.

హామీ బాబా క్యాన్సర్ ఆస్పత్రిలో స్థానికులకు ఉపాధి కల్పించాలి

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక నియోజకవర్గం, అగనంపూడి హెూమి బాబా కేన్సర్ హాస్పిటల్ నియామకాల్లో స్థానికులకు అవకాశాలు కల్పించాలని జనసేన పార్టీ డిమాండ్ చేశారు చేశారు.

స్థానిక హెూమిబాబా క్యాన్సర్ ఆసుపత్రి లో ఇటీవల వెలువడిన ఉద్యోగ ప్రకటనల్లో స్థానిక యువతకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి తీసుకోవాలి అని, అటెండెంట్ మరియు బ్లడ్ హెల్పెర్ ఉద్యోగాలను స్థానికులతోనే నియామకాలు చేపట్టాలని జనసేనపార్టీ పి ఎ సి సభ్యులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటం గా విడుదల చేసిన జీవో నెంబర్ 21 ప్రకారం 75% ఉద్యోగాలు స్థానికులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం పార్టీ నాయకులతో ఆసుపత్రి డైరెక్టర్ ఉమేష్ మహంత్ శెట్టి ని కలిసి చర్చించి, స్థానికులకి ప్రస్తుత మరియు భవిష్యత్ నియామకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు గడసాల అప్పారావు , రాజా , తిప్పల రమణారెడ్డి , విందుల వెంకటరమణ , దల్లి గోవిందరెడ్డి , దుల్ల రామునాయుడు ,మేడశెట్టి విజయ్ స్థానిక 79,85 వ వార్డు జనసేన నాయకులు జనసైనికులు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు దుర్ఘటన పట్ల ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర సంతాపం

న్యూ ఢిల్లీ/అమరావతి: నెల్లూరు జిల్లా కందుకూరు దుర్ఘటన మీద దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మరణించిన ప్రతి కుటుంబానికి 2 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి 50 వేల రూపాయలు అందజేస్తామని ట్వీట్లో పేర్కొన్నారు.ఈ దుర్ఘటన తనను బాధించిందని నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.మరో వైపు రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ కూడా ఈ దుర్ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అధికారులు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. ఇదిలా ఉండగా మృతుల కుటుంబాలకు చంద్రబాబు నాయుడు గత రాత్రి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించారు. అలాగే బాధిత కుటుంబానికి తెలుగుదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని చంద్రబాబు ప్రకటించడమే కాదు సభను కూడా రద్దు చేసుకున్నారు.

మరో వైపు ఈ ఘటన ప్రతీ ఒక్కరినీ కలచివేస్తోంది. గతంలో ఎప్పుడూ కూడా ఇలా జరగలేదు. రాజకీయ పార్టీల సభలకు వస్తూ యాక్సిడెంట్ అయి మరణించిన ఉదంతాలు ఉన్నాయి కానీ సభకు వచ్చి తొక్కిసలాటలో ప్రాణాలు వదలడం అంటే దారుణమే అంటున్నారు. దీంతో దేశమంతా ఈ ఘటన కలకలం రేపుతోంది. మృతులకు అంతా సంతాపం తెలియచేస్తున్నారు.ఇదిలా ఉండగా నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు బుధవారం రాత్రి నిర్వహించిన రోడ్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఇద్దరు మహిళలు సహా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ రోడ్ షో కొసం కందుకూరు వచ్చిన ప్రతిపక్ష నేతను చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారు. దాంతో జనం ఒక్కసారిగా ముందుకు తోసుకురావడంతో ఒక కాలువలో పడి అక్కడికక్కడే అయిదురుగు మరణించారు. మరో ముగ్గురు ఆసుపత్రిలో చనిపోయారు.

చంద్రబాబుపై కేసు నమోదు చేయాలి

నెల్లూరు జిల్లా కందుకూరులో టిడిపి అధినేత చంద్రబాబు సభలో తొక్కిసలాట చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందటం అందరినీ కలచివేస్తోంది. మరోవైపు ఈ ఘటన నేపథ్యంలో ఏపీ మంత్రి రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. పబ్లిసిటీ పిచ్చితో ఎనిమిది మంది మృతికి చంద్రబాబు కారణమయ్యారని ఆరోపించారు.

చంద్రబాబుపై కోర్టులు సుమోటోగా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ రూ. 2 కోట్ల చొప్పున పరిహారం ఇవ్వాలని అన్నారు. నారా లోకేశ్ యువగళం పేరుతో పాదయాత్రను ప్రకటించిన రోజే ఆ పార్టీకి చెందిన ఎనిమిది మంది మృతి చెందారని చెప్పారు.

ఆవ నూనె వంటలో వాడితే..

ఆవ నూనె.. ఉత్తర భారతదేశంలో వంటలో ఎక్కువగా దీన్ని వాడతారు. ఘాటన సువాసన ఈ నూనె ప్రత్యకత. ఆవ నూనె వంటకు రుచి ఇవ్వడమే కాదు.. ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. ఆవ నూనెలో.. యాంటీ ఆక్సిడెంట్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మోనో-అన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్, విటమిన్ ఇ, మినరల్స్, ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఆవ నూనె అనేక వ్యాధులకు ఔషధంలా పనిచేస్తుంది. పాత రోజుల్లో చిన్నారులు ఇన్నెక్షన్‌కు గురి కాకుండా ఆవనూనెతో మర్దన చేసేవారు. జలుబు వంటివి చేస్తే ముక్కు, చెవులలో ఆవనూనె చుక్కలు వేసేవారు. ఆవనూనెతో ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో తెలుసుకోవాలి.

జలుబు నుంచి ఉపశమనం.. శీతాకాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలు ఎక్కువగా వేధిస్తూ ఉంటాయి. జలుబు నుంచి ఉపశమనం పొందడానికి ఆవ నూనె ఎఫెక్టివ్‌గా పని చేస్తుంది. ఉపిరితిత్తుల్లో శ్లేష్మం పేరుకుపోవడం, ముక్కు దిబ్బడ నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది. ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం పొందడానికి, వేడినీటిలో కొన్ని చుక్కల ఆవాల నూనె వేసి ఆవిరిని పట్టండి. ఇది కాకుండా, ఆవ నూనెలో వెల్లుల్లి రెబ్బలు వేసి వేడిచేయండి. ఈ నూనెను.. ప్రతిరోజూ పడుకునే ముందు ఛాతీ మీద రాసుకుంటే.. కఫం, శ్లేష్మం కరుగుతుంది.

గుండెకు మంచిది.. ఆవనూనెలో ఉండే మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్‌లు, ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్‌లు ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ (రక్త ప్రవాహం లేకపోవడం వల్ల వచ్చే గుండె జబ్బులు) ముప్పును 50 శాతం తగ్గిస్తాయి. దీనితో పాటు, ఆవాల నూనె చెడు ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది, మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మంచి కొలెస్ట్రాల్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీ వంటలో, సలాడ్‌లో ఆవనూనె నూనె వేసుకుని తీసుకోవచ్చు.

నోటి ఆరోగ్యానికి మంచిది.. దంత సమస్యలను దూరం చేయడంలో ఆవాల నూనె మేలు చేస్తుంది. ఆవ నూనె వాడి.. చిగురువాపు, పీరియాంటైటిస్ (గమ్ ఇన్ఫెక్షన్) వంటి సమస్యలు దూరం అవుతాయి. దీనితో పాటు, నోటి శుభ్రత కూడా మెరుగుపడుతుంది. అర టీస్పూన్ ఆవాల నూనె, ఒక టీస్పూన్ పసుపు, అర టీస్పూన్ ఉప్పు కలిపి పేస్టలా రెడీ చేసుకోండి. ఈ పేస్ట్‌తో పళ్లు శుభ్రం చేసుకోండి. ఈ పేస్ట్‌తో వారానికి మూడు సార్లు పళ్లు శుభ్రం చేసుకుంటే.. పళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

అర్థరైటిస్ నొప్పి మాయం.. అర్థరైటిస్, కండరాల నొప్పి, కీళ్ల నొప్పులను ఉపశమం పొందడానికి ఆవ నూనె సహాయపడుతుంది. ఆవ నూనెలో ఉండే.. ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్ శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. శరీరంలో వాపును తగ్గించి.. నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది. అర్థరైటిస్ నొప్పి, కీళ్ల నొప్పి తగ్గాలంటే.. చిన్న మంటపై ఆవ నూనె వేడి చేసి.. ప్రభావిత ప్రాంతంలో మసాజ్ చేయండి. ఆవ నూనెతో క్రమం తప్పకుండా మసాజ్ చేయడం వల్ల కండరాలు, కీళ్ళు నొప్పి తగ్గుతాయి.

క్యాన్సర్ కణాలతో పోరాడుతుంది.. ఆవ నూనెలో క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడానికి పని చేస్తుంది. పెద్దప్రేగు క్యాన్సర్ బారిన పడిన ఎలుకలపై జరిపిన అధ్యయనంలో... ఆవ నూనె క్యాన్సర్ కణాలతో పోరాడటంలో ప్రభావవంతంగా పని చేస్తుందని స్పష్టమైంది. క్యాన్సర్‌ను నివారించాలంటే.. మీ వంటలో ఆవ నూనె వాడండి.

ఆస్తమా లక్షణాలు తగ్గిస్తుంది.. ఆస్తమా అనేది శ్వాసకోశ సమస్య, ఇది చల్లని వాతావరణంలో మరింత తీవ్రం అవుతుంది. ఆస్తమా పేషెంట్స్‌కు ఆవ నూనె సహాయపడుతుంది. ఇది ఆస్తమా లక్షణాలను తగ్గించడానికి పనిచేస్తుంది. ఆస్తమాతో బాధపడేవాళ్లు.. వారి డైట్‌లో ఆవాలు, ఆవనూనె తీసుకుంటే మంచిది. ఆవ నూనె సైనస్‌లను తొలగించడానికి ఉపయోగపడుతుంది.

జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది..

ఆవ నూనె యాంటీ బాక్టీరియ, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది హానికరమైన ఇన్ఫెక్షన్ల నుంచి జీర్ణవ్యవస్థకు రక్షణ కల్పిస్తుంది.

ఈ యాక్టివిటీస్‌తో.. బ్రెయిన్ షార్ప్ అవుతుంది..!

కంప్యూటర్‌ను CPU ఎలా నియంత్రిస్తుందో.. మన శరీరాన్ని మెదడు అలా కంట్రోల్ చేస్తుంది. ఇది ఆరోగ్యంగా, యాక్టివ్‌గా ఉండేవే మిగతా జీవక్రియలన్నీ సవ్యంగా జరుగుతాయి. కానీ వయసు పెరిగే కొద్దీ మెదడు బలహీనపడటంతోపాటు జ్ఞాపకశక్తి కూడా మసకబారుతుంది. మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. చాలా మంది ఏవేవో మెడిసిన్స్ వాడుతూ ఉంటారు. అయితే.. మీ బ్రెయిన్‌ను షార్ప్ చేసుకోవడానికి కొన్ని చిట్కాలు ఎఫెక్టివ్‌గా పని చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. మెదడుకు యాక్టివిటీ ఇవ్వడం వల్ల జ్ఞాపకశక్తి, సృజనాత్మకత, జ్ఞానశక్తి పెరుగుతాయి. ఈ అద్భుతమైన టిప్స్ డిమెన్షియా, అల్జీమర్స్ వంటి సమస్యలు రాకుండా రక్షిస్తాయి. పనితీరును మెరుగుపరిచే.. చిట్కాలు ఏమిటో తెలుసుకోవాలి.

మెడిటేషన్ చేయండి..

మనిషి భావోద్వేగాలు, భయాలు మెదడు కణాల పరిమాణాన్ని తగ్గిస్తాయి. దీని వల్ల మెదడు పనితీరు నెమ్మదించడం, వాస్తవాలను అర్థం చేసుకోవడంలో, నిర్ణయాలు తీసుకోవడంలో, స్పందించడంలో కొంత వెనకబడుతుంది. మెడిటేషన్ చేయడం వల్ల ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ధ్యానం చేసేవాళ్లు ఏ విషయాన్నైనా తొందరగా గుర్తుకు తెచ్చుకోగలరు.. నేర్చుకోగలరు. నేషనల్ సెంటర్ ఫర్ కాంప్లిమెంటరీ అండ్ ఇంటిగ్రేటివ్ హెల్త్ ప్రకారం, ధ్యానం మెదడు శక్తిని పెంచుతుంది.

విజువలైజ్ చేసుకోండి..

జ్ఞాపకశక్తిని బలోపేతం చేయడానికి, విజువలైజేషన్ సహాయపడుతుంది. ఉదాహరణకు, మీరు మార్కెట్‌కు వెళుతున్నట్లయితే, ఇంటి నుంచి బయలుదేరే ముందు, మీరు మార్కెట్లో ఉన్నారని, అవసరమైన వస్తువులను కొన్నారని ఊహించుకోండి. విజువలైజేషన్ మెదడుకు వ్యాయామంలా పని చేస్తుంది.

వ్యాయామం చేయండి..

వ్యాయామం శరీరానికి, ఆరోగ్యానికే కాదు.. మెదడుకూ మేలు చేస్తుంది. వ్యాయామం చేసే సమయంలో మెదడులో కొన్ని రసాయన మార్పులు జరుగుతాయి. మెదడు చురుగ్గా ఉండటానికి కావాల్సిన పలు న్యూరోట్రాన్స్ మీటర్స్ వ్యాయామం చేయడం వల్ల విడుదలవుతాయి. అలాగే మెదడుకు తగినంత ఆక్సిజన్ రక్తం ద్వారా సరఫరా అవుతుంది. తద్వారా మెరుగైన ఆలోచనలు, సత్వర నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతుంది.

ఈ ఆటలు ఆడండి..

సుడోకు, క్రాస్‌వర్డ్‌ల వంటి ఆటలు మెదడుకు ఛాలెంజ్ చేస్తాయి. దీని కారణంగా మెదడు తన పూర్తి సామర్థ్యంతో పనిచేయడం ప్రారంభిస్తుంది. మెదడుకు క్రమ కల్పించాలి.. అప్పుడే సరిగ్గా పనిచేస్తుందని పెద్దలు, నిపుణులు అంటున్నారు. దీని వల్ల మెదడు పనితీరు క్రమంగా మెరుగవడం గమనించొచ్చని నిపుణులు చెబుతున్నారు.

సంగీతం వినండి..

ఉదయం లేవగానే చక్కటి సంగీతాన్ని వినడం అలవాటు చేసుకోండి. మెదడులో ఎన్ని ఆలోచనలు ఉన్నా, ఎలాంటి పరిస్థితులున్నా సంగీతం మనిషి మానసిక స్థితిని మార్చేస్తుంది. సంగీతం వినే సమయంలో మెదడు డోపమైన్‌ను విడుదల చేస్తుంది. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. ఒకే విషయంపై ఏకాగ్రత పెంచుకోవచ్చు. అల్జీమర్స్ వంటి మెదడు సంబంధిత వ్యాధులను సైతం సంగీతం కొంతమేర నయం చేస్తుందట.

కొత్త విషయాలు నేర్చుకోండి..

మనస్సు బలహీనపడటానికి ఒక ప్రధాన కారణం ఏమిటంటే, మనం కొత్త విషయాలు నేర్చుకోవడం లేదా కొత్త వ్యక్తులను కలవడం మానేయడం. దీని కారణంగా మెదడు నేర్చుకునే విధానాన్ని మరచిపోవడం ప్రారంభిస్తుంది. అందుకే ఎప్పుడూ కొత్త విషయాలు నేర్చుకోవాలి.

ఈ సమస్య ఉంటే ఎముకలు బలహీనపడతాయ్.. జాగ్రత్త..!

ఆస్టియోపోరోసిస్ పెద్ద సమస్యగా మారుతోంది. మనదేశంలో సుమారు 5 కోట్ల మంది దీంతో బాధపడుతున్నారని అంచనా. మనదేశంలో ఆస్టియోపోరోసిస్ కారణంగా ఏటా సుమారు కోటి మంది ఎముకలు విరిగిపోయి బాధపడుతున్నారు. ఆస్టియోపోరోసిస్ అంటే.. ఎముకలు గుల్లబారటం. ఎముకల చేవ తగ్గిపోయి, దృఢత్వం కోల్పోయి.. బలహీనంగా అయిపోవటం. ఆస్టియోపోరోసిస్ వల్ల కణజాలం సాంద్రత తగ్గుతుంది. ఆస్టియోపోరోసిస్ పేషెంట్స్‌కు మామూలుగా కిందపడినా ఎముకలు విరిగిపోతుంటాయి. ఆస్టియోపోరోసిస్‌లో తరచూ తుంటి, మణికట్టు, వెన్నెముక వంటివి విరగటం చూస్తుంటాం. ఆస్టియోపోరోసిస్‌లో తొలిసారి ఎముక విరిగేంతవరకూ ఎలాంటి లక్షణాలూ కనిపించవు. ఆస్టియోపోరోసిస్ వల్ల నొప్పి, వైకల్యం, మంచానికే పరిమితం కావడం, కొన్ని సార్లు మరణమూ సంభవించవచ్చు.

ఎముకల క్షీణత వ్యక్తి లైఫ్‌సైకిల్‌లో మామూలే.. కానీ సాధారణం కంటే.. క్షీణత వేగం ఎక్కువగా ఉంటే.. ఆస్టియోపోరోసిస్ సమస్య తలెత్తుతుంది. ఆస్టియోపోరోసిస్ రావడానికి చాలా కారణాలు ఉన్నాయి.

వయసు పెబడితే..

వయసుతో పాటు ఆస్టియోపోరోసిస్ ముప్పు పెరుగుతూ వస్తుంది. ఎలాంటి వ్యాధులు లేకపోయినా.. 60 ఏళ్ల పైబడ్డ మహిళలకు, 70 ఏళ్ల పైబడ్డ పురుషులకు ఆస్టియోపోరోసిస్ వచ్చే అవకాశం ఎక్కువ. 65 ఏళ్లు దాటిన మహిళల్లో దాదాపు 85% మంది ఆస్టియోపోరోసిస్‌తో బాధపడుతున్నారని అంచనా. వృద్ధులు ఎముకల దృఢత్వాన్ని తరచూ పరీక్షించుకోవటం మంచిది.

వంశ చరిత్ర..

ఆస్టియోపోరోసిస్ వంశపారంపర్యం గానూ సంక్రమించే అవకాశం ఉంది. మీ కుటుంబంలో ఎవరికైనా ఎముకలు గుల్లబారటం, మెడ బాగా ముందుకు వంగిపోవటం, తుంటి విరగటం వంటి సమస్యలు ఉంటే.. మీరు జాగ్రత్తగా ఉండటం మంచిది. ఇలాంటి వారికి ఆస్టియోపోరోసిస్ వచ్చే ప్రమాదం ఎక్కువ.

బరువు తక్కువగా ఉన్నా

శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ) 19 కన్నా తక్కువగా ఉన్నట్టయితే ఆస్టియోపోరోసిస్ ముప్పు ఉన్నట్టే. నెలసరి నిలిచిపోయిన మహిళల్లో ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయులు తగ్గుతాయి. ఇది ఆస్టియోపోరోసిస్‌కు దారితీస్తుంది. బలహీనంగా ఉన్నవారికి ఎముకలు విరిగిపోయే అవకాశమూ ఎక్కువే.

ఈ అలవాట్లు ఉంటే ప్రమాదం..

అల్కహాల్ ఎక్కువగా తాగినా, . సిగరెట్లు, బీడీలు, చుట్టలు అలవాటు ఉన్నా ఆస్టియోపోరోసిస్ వచ్చే ప్రమాదం ఉంది.

ఈ సమస్యలు ఉంటే..

కీళ్లవాతం, ప్రోస్టేట్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, దయరాటిస్, థైరాయిడ్ ,త్వరగా నెలసరి నిలిచిపోవటం, అండాశయాలు తొలగించాల్సి రావటం, హెచ్‌బీవీ, హెపటైటిస్ సీ వంటి జీర్ణకోశ సమస్యలు.. ఉంటే.. ఆస్టియోపోరోసిస్ ముప్పు ఎక్కువగా ఉంటుంది.

ఎముకలు బలహీనపడటం సడెన్‌గా వచ్చే సమస్యకాదు. ముందుగానే జాగ్రత్తలు పాటిస్తే.. ఆస్టియోపోరోసిస్ ముప్పును తగ్గించుకోవచ్చు. ఎముకలు బలంగా ఉండేలా చూసుకోవచ్చు. ఆ జాగ్రత్తలు ఏమిటో చూసేయండి.

పోషకాహారం తీసుకోండి..

ఎముకల ఆరోగ్యానికి క్యాల్షియం, విటమిన్ డి, ప్రొటీన్ చాలా అవసరం. పాలు.. పెరుగు, మజ్జిగ, పన్నీర్, చీజ్ వంటి డైరీ పదార్థాలు.. పాలకూర వంటి ఆకు కూరలు.. సాల్మన్, సార్డైన్ వంటి చేపలను క్రమం తప్పకుండా తీసుకుంటే క్యాల్షియం ఎక్కువగా లభిస్తుంది. రోజూ కాసేపు ఒంటికి ఎండ తగిలేలా చూసుకుంటే విటమిన్ డిని పొందొచ్చు. మన శరీరం కాల్షియం గ్రహించుకోవడానికి, ప్రొటీన్ అవసరం, ఆహారంలో తగినంత ప్రొటీన్ ఉండేలా చూసుకోవటం మంచిది. పప్పులు, చేపలు, పీతలు, రొయ్యలు, మాంసం, చికెన్, పాల పదార్థాలలో ప్రొటీన్ ఎక్కువగా లభిస్తుంది. ఇవి మీ డైట్‌లో చేర్చుకోండి. రోజూ కాసేపు ఒంటికి ఎండ తగిలేలా చూసుకుంటే విటమిన్ డిని పొందొచ్చు.

వ్యాయామం చేయండి..

క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం ఎముకల ఆరోగ్యానికి మంచిది. బరువులు ఎత్తే, కండరాలను బలోపేతం చేసే, శరీర నియంత్రణకు తోడ్పడే వ్యాయామాలు ఎముకలకు మేలు చేస్తాయి. బరువు అదుపులో ఉంచుకోవటం మంచిది. ఆల్కహాల్ తాగడం తగ్గించాలి, స్మోకింగ్ అలవాటు ఉంటే మానేయండి.

ఎముక బలాన్ని టెస్ట్ చేయించుకోండి..

ఎముక సాంద్రతను తెలిపే పరీక్ష చేయించుకోవాలి. డ్యూయల్ ఎనర్జీ ఎక్స్-రే అబ్సార్బియోమెట్రీ (DXA లేదా DEXA) స్కాన్ చేయించుకుంటే మంచిది. ఆస్టియోపోరోసిస్ ఉన్నట్టు నిర్ధారణ అయితే కనీసం 2-3 సంవత్సరాల పాటు చికిత్స తీసుకోవాలి.

ఈ విటమిన్స్‌తో మీ చర్మం ఎప్పుడూ మెరుస్తూ ఉంటుంది..!



మగువలు.. అందానికి చాలా ఇంపార్టెన్స్ ఇస్తూ ఉంటారు. ముఖం నిగనిగ మెరవడానికి, ఎలాంటి మచ్చలు లేకుండా స్పాట్‌లెస్ ఉండటం కోసం ఏవేవో క్రీమ్‌లు, ప్యాక్‌లు అప్లై చేస్తూ ఉంటారు. అయితే.. మన సౌందర్యాన్ని రెట్టింపు చేయడానికి విటమిన్లు కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. మనం రోజూ తీసుకునే ఆహారంలో ఈ విటమిన్లు ఉండేలా చూసుకుంటే.. చర్మం ఆరోగ్యంగా, అందంగా ఉంటుందని చెబుతున్నారు.

విటమిన్ ఈ..

కణాలను ఒత్తిడి బారి నుంచి విటమిన్-ఇ కాపాడుతుంది. శరీరంలో నీటి పృథాను అరికట్టి చర్మం తేమగా ఉండేలా చేస్తుంది. చర్మాన్ని తేమగా, మృదువుగా మెరిసేలా చేసే గుణాలు ఇందులో మెండుగా ఉంటాయి. సూర్యకిరణాల ప్రభావం చర్మంపై పడకుండా విటమిన్ ఈ సంరక్షిస్తుంది. చర్మాన్ని పొడారకుండా కాపాడుతుంది. వెజిటబుల్ ఆయిల్, ఆకు పచ్చని కూరగాయలు, బ్రొకలి, బొప్పాయి, వేరుశనగ, విత్తనాలు, గింజలను మీ ఆహారంలో ఎక్కువగా తీసుకుంటే.. విటమిన్ ఈ పుష్కలంగా అందుతుంది.

విటమిన్ ఏ..

విటమిన్ ఏలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది చర్మానికి కాంతిని ఇస్తుంది. ఇది సూర్యకిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మంపై మచ్చలను తగ్గిస్తాయి. త్వరగా ఏజింగ్ లక్షణాలు కనిపించకుండా చేయడంలో ఏ విటమిన్ ముందుంటుంది. చర్మంపై ముడతలు, మచ్చలు, గీతలను నిరోధిస్తుంది. . చర్మం బాగుండాలంటే కొలాజన్ ఉత్పత్తి చాలా అవసరం. విటమిన్ ఎ, కొలాజన్ ఉత్పత్తిని పెంచుతుంది. మీరు శాకాహారులైతే మీ డైట్ లో బ్రకోలీ, కాలే, పాలకూర, చిలగడ దుంప, క్యారెట్, పాలు, పెరుగు, చీజ్ వంటి వాటిని చేర్చండి. మాంసాహారులైతే గుడ్డు, సాల్మన్ చేప, ఆయిలీ చేపలు వంటివి తింటే మంచిది.

విటమిన్ డీ..

చాలా మంది ఎండలో ఉంటే అందం దెబ్బ తింటుందనే భావనలో ఉంటారు. కానీ, ఉదయపుటెండలో సహజసిద్ధంగా లభించే విటమిన్ డీ.. త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా రక్షిస్తుంది. ముఖంపై గీతలు ముడతలు పడకుండా రక్షిస్తుంది. ఫ్యాటీ ఫిష్ చర్మం, ఫిష్ లివర్ ఆయిల్స్, గుడ్డు పచ్చ సొన, చీజ్, పుట్టగొడుగుల్లో విటమిన్ డీ సమృద్ధిగా ఉంటుంది. వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే మంచిది.

విటమిన్ కె..

విటమిన్ కె గాయాలు, పుండ్లు, వాపులు వంటి వాటికి మెడిసిన్‌లా పనిచేస్తుంది. ఇది డ్రైచ్ మార్కులు, మచ్చలు, పిగ్మంటేషన్, కంటికింద డార్క్ సర్కిల్స్ తగ్గించడంలో ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మొలకెత్తిన పెసలు, శనగల్స్, అలాగే ఆకుకూరలు, చేప, గుడ్డు వంటివాటిలో విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది. ఇవి మీ డైట్‌లో చేర్చుకోండి.

విటమిన్ సీ..

విటమిన్ ఉమ్యూనిటీ బూస్ట్ చేయడానికే కాదు.. అందాన్ని రెట్టింపు చేయడానికీ సహాయపడుతుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి సాగే గుణాన్ని అందిస్తుంది. విటమిన్ సీ.. మచ్చలు, పిగ్మంటేషన్‌ను తగ్గిస్తుంది. సిట్రస్ పండ్లు, కాలీఫ్లవర్, బ్రొకోలీ , జామకాయలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది.

విటమిన్ బీ..

విచ్చిన్నమైన చర్మ కణాలు, కణజాలాన్ని పునరుతి చేస్తుంది.. కొత్త కణాలను ఉత్పత్తి చేసి, బలోపేతం చేస్తుంది. యాక్నే బారిన పడకుండా చర్మాన్ని కాపాడుతుంది.

ఈ ఆహారాలు మూత్రపిండాల్లో రాళ్లను కలిగిస్తాయి



కిడ్నీలో రాళ్లకు చికిత్స చేయడం కంటే స్టోన్-ఫార్మింగ్ పదార్థాలను నివారించడం చాలా ముఖ్యం, ఆ ఆహారాలు ఏమిటో చూద్దాం. కిడ్నీలో స్టోన్ ఉన్నప్పుడు నొప్పిని ఊహించడం చాలా కష్టం. అది అనుభవించిన వారికే తెలుసు అంటున్నారు.

కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి మన ఆహారం కూడా ఒక కారణం. ఈ పంటకం మన ఇష్టాలను కలిగి ఉంటుంది. ఎందుకంటే కొన్ని ఆహారాలలో కాల్షియం, ఆక్సలేట్, ఫాస్ఫేట్, యూరిక్ యాసిడ్ మరియు సిస్టీన్ వంటి సూక్ష్మ పదార్థాలు ఏర్పడే అవకాశం ఉంది.

మూత్రపిండంలో రాళ్లు ఆక్సలేట్ కాల్షియంతో బంధిస్తుంది మరియు మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడిన తర్వాత మళ్లీ మళ్లీ రావడానికి ఇది ఒక ముఖ్యమైన అంశం. రసాయనాలు సాధారణంగా మొక్కలలో కనిపిస్తాయి. మన శరీరానికి అవసరమైన పోషకం కాదు. ఇది ప్రొటీన్ లేదా కాల్షియం రిచ్ ఫుడ్ ద్వారా వినియోగించబడుతుంది. మొక్కల ఆహారాలలో ఆక్సలేట్ తక్కువగా ఉంటుంది మరియు శరీరానికి హాని కలిగించదు. కానీ ఎక్కువైతే అది మన అవయవాలను తీవ్రంగా దెబ్బతీస్తుంది. అధిక కాల్షియం ఆక్సలేట్ ఆహారాల జాబితా గణనీయమైన మొత్తంలో ఆక్సలేట్‌ల ఉత్పత్తికి దారి తీస్తుంది. అధిక కాల్షియం ఆక్సలేట్ ఆహారాలు కూరగాయల నుండి పండ్లు మరియు గింజల వరకు ఏ రూపంలోనైనా రావచ్చు. తదుపరిసారి మీరు భోజనాన్ని ప్లాన్ చేయండి.

కిడ్నీలో రాళ్లు ఉన్నవారు ఈ పచ్చి కూరగాయలను తినకూడదు పచ్చని కూరగాయలు ముఖ్యంగా ఆకుకూరలు, బెండకాయ, బీన్స్ మరియు బీట్ రూట్ లలో సహజ ఆక్సలేట్‌లు పుష్కలంగా ఉంటాయి. మీరు కిడ్నీ స్టోన్ చికిత్సలో ఉన్నట్లయితే ఈ కూరగాయలను నివారించండి.

కిడ్నీలో రాళ్లు ఉన్నవారు కాయధాన్యాలు మరియు పప్పులు తగ్గించుకోవాలి లిమా బీన్స్, గార్బాంజో బీన్స్, బ్లాక్ చికిన్స్, కాయధాన్యాలు మరియు సోయాబీన్స్ వంటి పప్పుధాన్యాల హెవీ ప్రొటీన్లు సమానంగా అధిక మొత్తంలో ఆక్సలేట్‌లతో వస్తాయి. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు పప్పులు తగ్గించుకోవాలి.

మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారికి పిండి పదార్థాలు తగ్గించుకోవాలి తొక్కలతో కాల్చిన లేదా ఉడికించిన బంగాళదుంపలు, చిలగడదుంపలు, గోధుమ రవ్వ. బ్రౌన్ రైస్, ఫ్రెంచ్ ఫ్రైస్, ఊక తృణధాన్యాలు మరియు తురిమిన గోధుమ తృణధాన్యాలు ఆక్సలేట్ రాళ్ల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తాయి. అయినప్పటికీ, మీరు ధాన్యాన్ని ఇష్టపడే వారైతే గోధుమలు లేదా ఓట్స్ తొడించండి.

మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారు విటమిన్ సి అధికంగా ఉండే నారింజ, కివి, అత్తి పండ్లను, ఉదా బ్రాక్, ఖర్జూరం మరియు పైనాపిల్స్ సులభంగా ఆక్సలేట్ అణువులుగా మార్చబడతాయి.

కిడ్నీలో రాళ్లు ఉన్నవారు నట్స్ తగ్గించుకోవాలి బాదం, జీడిపప్పు, పిస్తా మరియు వేరుశెనగ వంటి కొన్ని గింజలు మీకు కిడ్నీలో రాళ్లు ఉన్నప్పుడు కాల్షియం కోసం చాలా ఆరోగ్యకరమైనవి. ఇవి ఆక్సలేట్ రాళ్లు. కిడ్నీలో రాళ్లతో బాధపడేవారికి ఇది మేలు కంటే ఎక్కువ హాని చేస్తుంది.

మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారికి ఎర్రటి పండ్లు తినడం తగ్గించుకోవాలి బీట్‌రూట్, కోరిందకాయ మరియు క్రాన్‌బెర్రీ వంటి ఆరోగ్యకరమైన పండ్లలో సహజ ఆక్సలేట్‌లు పుష్కలంగా ఉంటాయి. వాటిలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, ఈ ఆహారాలు రక్తంలోని ఆక్సలేట్ స్థాయిలను సెకన్లలో పెంచుతాయి.

కిడ్నీలో రాళ్లు ఉన్నవారికి ఆరోగ్యకరమైన పానీయం కిడ్నీలో రాళ్లు ఉన్నవారు కాఫీ మరియు టీ తీసుకోవడం పరిమితం చేయాలి. ఈ రెండూ కిడ్నీలో రాళ్ల ఉత్పత్తిని పెంచుతాయని తేలింది.

హత్య కేసు నిందితులను రిమాండ్‌కు తరలింపు

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అనంతగిరి మండలం మండలం రొంపల్లి పంచాయతీ కు చెందిన పసిని గ్రామానికి చెందిన జన్ని గంగులు తండ్రి ఆశయ్య అనే గిరిజన కులానికి చెందిన అతను అదే పంచాయతీకి చెందిన మర్రివలస గ్రామానికి చెందిన దమ్మి సోములు యొక్క భార్యకు అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో తేదీ 26 12 2022 దిన దమ్మి సోములు మరియు అతని బావమరిది అయినా ఎర్ర బోయిన రమేష్ అనే ఇద్దరూ కలిసి జన్ని గంగులను తువ్వాలుతో మెడకు చుట్టి కర్రతో చేతులతో కొట్టి చంపడం జరిగినది సదరు విషయం తెలుసుకున్న వెంటనే సదరు ఇద్దరు ముద్దాయిలను అదుపులో తీసుకొని అనంతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ కె రాము గారు మరియు అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ జడి బాబు గారు సదారు నేర స్థలం ను పరిశీలించి సదరు నేరం గురించి ఎంక్వైరీ చేసి ఈ దినం అనగా తేదీ 28 12 2022 దిన సదరు ఇద్దరు ముద్దాయిలను శ్రీ సర్కిల్ ఇన్స్పెక్టర్ అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపడం జరిగినది.

హక్కుల పరిరక్షణకు చిత్తశుద్ధితో కృషి చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. జీవీఎంసీ దరి మానవ హక్కుల కౌన్సిల్ కార్యాలయంలో క్యాలెండర్ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మానవ హక్కుల కమిషన్ సూచనలను, కేసుల విషయంలో ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం అమలు చేసినప్పుడే ప్రజల హక్కుల పరిరక్షణ జరుగుతుందని తెలిపారు. మానవ హక్కుల పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, గత 23 సంవత్సరాలుగా తమ సంస్థ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తుందని హ్యూమన్ రైట్స్ డిఫెండర్లు వీఎన్ఎన్ మూర్తి, అప్పారావు, సీతామహాలక్ష్మి, మార్టిన్ పెరయిరా, ఇస్మాయిల్ పేర్కొన్నారు. సంస్థ ద్వారా అందించే సేవల విషయంలో అవగాహన కోసం క్యాలెండర్ ఆవిష్కరించినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు సన్ మూర్తి పాల్గొని సంస్థ సేవలను ప్రశంసించారు.

పేదలకు నిత్యవసర వస్తువుల పంపిణీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దివ్య వెల్ఫేర్ సొసైటి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో గురువారం స్థానిక వివేకానంద హాల్ లో పేదలకు వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్నవ్యాధిగ్రస్తులకు దుస్తులు నిత్యవసర సరుకులను పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు,యువజన విభాగ అధ్యక్షులు జాజుల రమేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. .ఈ సందర్భంగా జానీ, రమేష్ లు మాట్లాడుతూ సమాజ సేవ ధ్యేయంగా దివ్య వెల్ఫే ర్ సొసైటీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో జి సురేష్ కుమార్, పాస్టర్ జోసెఫ్, డాక్టర్ కిషోర్ కుమార్, రమేష్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

గడపగడపకు మన ప్రభుత్వం

పరవాడ, (విశాఖ సమాచారమ్): గడప గడపకు మన ప్రభుత్వం లో భాగంగా ప్రతి సచివాలయ పరిధిలో 20 లక్షల నిధులు మంజూరు చేసితిరి. మండలంలో గొర్లివానిపాలెం పంచాయితీలో సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు 7 లక్షల రూపాయలు వెచ్చించి సీసీ డ్రైనేజ పనులను గురువారం ప్రారంభించారు. చింతల గొర్లివానిపాలెంలో రామాలయం దగ్గర నుంచి తురక మధుము గెడ్డ వరకు ఈ పనులు జరుగుతాయని తెలియజేశారు. ఈ. కార్యక్రమంలో ఎంపీటీసీ గొర్లి ఏరుకునాయుడు వరలక్ష్మి ఉప సర్పంచ్ గొర్లిరామారావు వార్డు మెంబర్స్ పైల మాధురి పోలిరెడ్డిఅప్పారావు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ జరగనివ్వం

అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు విశాఖ ఉక్కు మెయిన్ గేట్ వద్ద నిరాహార దీక్ష కార్యక్రమానికి సంఘీభావంగాకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఆనాడు ఇనుము చౌకబారుగా కొనుగోలు చేస్తారనిప్రజలు మేలు కోసం విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు స్థాపించడం జరిగింది దీనిని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రజలకు ఇబ్బంది గురిచేస్తు ప్రజల సొత్తును విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు బీజేపీ పార్టీ ప్రైవేటు కరణ చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. పాచిపెంట శాంతకుమారి మాట్లాడుతూ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ 70 సంవత్సర పరిపాలనలో అనేక రకములు అయినట్టు వంటి పరిశ్రమలు చేపట్టింది రైల్వే. బిఎస్ఎన్ఎల్. విమానాశ్రయాలు. ఇందులో భాగంగా విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు ఈ పరిశ్రమలు సుమారుగా 50వేల మంది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారు దీనిని అప్పనంగా బిజెపి పార్టీ వారి యొక్క సొత్తుగా చౌకబారుగా అమ్మకానికి ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుంది దీనిని కాంగ్రెస్ పార్టీ త్రివంగా ఖండిస్తున్నాము బిజెపి పార్టీ ప్రైవేట్ కరణ చేసిన పరిశ్రమలన్ని కూడా రాబోయే రోజుల్లో మా ప్రియతమా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే ప్రభుత్వ సంస్థలు అన్నీ కూడా యధావిధిగా కొనసాగిస్తాం. బిజెపి పార్టీ 8 సంవత్సర పరిపాలనలో ఒక్క ప్రభుత్వ రంగ సంస్థలు కూడా నిర్మించలేదు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు భారతదేశ ప్రజలకు లూటీ చేస్తూ బిజెపి పార్టీ మతోన్మధులకు దేశాన్ని అల్లో కల్లలు చేస్తూ భయభ్రాంతులను సృష్టిస్తూ పరిపాలనలో విఫలమైందని ఈ సందర్భంగా శాంతకుమారి ఆవేదన వ్యక్తం చేశారు రాబోయే రోజుల్లో బిజెపిని గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని దీనికి తోడు వత్తాసు పలుకుతున్న వైఎస్ఆర్సిపి పార్టీని కూడా సాగనంపడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సిద్ధ పడుతున్నారు అని మీడియా మిత్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ రాష్ట్ర నాయకులు AICC సెక్రెటరీ శ్రీ కిష్టప్పా తిలక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి,రుతల శ్రీరాం మూర్తి,మంత్రి రాజశేఖర్, జి గోవింద్ రాజు, వజపతి శ్రీను, గుత్తుల శ్రీనివాసరావు, బొడ్డు శ్రీనివాసరావు, మూల వెంకట్రావు, జెర్రిపోతుల ముత్యం నాయుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు టిడిపి, సిపిఎం నాయకులు స్టీల్ ప్లాంట్ కార్మికులు మహిళల నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసారు.

కందుకూరు ఘటన టీడీపికి ఒక బ్లాక్ డే

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నెల్లూరు జిల్లా, కందుకూరు సభలో బుధవారం రాత్రి దురదష్టవశాత్తూ 8 మంది చనిపోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. వారికి రాష్ట్రంలోని ప్రతి ఒక్క టీడీపి కార్యకర్తలు అండగా ఉంటామని అన్నారు. గురువారం అనకాపల్లి పట్టణం,గవరపాలెంలోని పార్టీ కార్యాలయంలో నెల్లూరి జిల్లా కందుకూరులో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు సభలో దురదష్టవశాత్తూ చనిపోయిన వారికి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు. కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీస్ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాథ్,ఎంపిటిసి తోటాడ విజయ్,పార్టీ రాష్ట్ర టి ఎన్ టి యు సి నాయకులు ధనాల విష్ణు చౌదరి, మండల క్లస్టర్ ఇంచార్జి తలారి కాళీ నాయుడు, మాజీ సర్పంచ్ మెడిశెట్టి నూకరాజు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సంకర్లా సాయి దీపు, మండల తెలుగు యువత అధ్యక్షులు మరపురెడ్డి సత్యనారాయణ, కరణం రమణ,కాండ్రేగుల రాజు, చెల్లురి శ్రీను, వేగి కృష్ణా, కరణం కోటి, బోధా గోవిందా, దొడ్డి రాము, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యత నిధులతో ఎలక్ట్రా స్టీల్ మహిళా సాధికారత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలో అగ్రగామిగా ఉన్న ఎలక్ట్రోస్టీల్ క్యాస్టింగ్స్ లిమిటెడ్ (ఈసీఎల్) తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం కింద నైపుణ్యాభివృద్ధి కేంద్రం నెలకొల్పి మహిళలలో సాధికారత నెలకొల్పుతుందని చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ సురేష్ ఖండేల్వాల్ తెలిపారు. మహిళలకు సాధికారికత కల్పించేందుకు, ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు తోడ్పడే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభించబడిందన్నారు. శ్రీకాళహస్తి పరిసర గ్రామాల్లో నివసించే మహిళల కోసం టైలరింగ్ అండ్ ఫ్యాషన్ డిజైనింగ్ లో 100 రోజుల పాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. శ్రీకాళహస్తికి చెందిన సిటిజెన్స్ వెల్ఫేర్ ఫోరమ్ సంస్థకు చెందిన వృత్తినిపుణులైన శిక్షకులు మహిళలకు శిక్షణ అందిస్తున్నారు. దుస్తులు కుట్టడం ద్వారా నెలకు రూ.15,000 నుంచి రూ.18,000 దాకా పొందగలుగు తున్నారు. తద్వారా కుటుంబ ఆదాయానికి చేదోడుగా ఉండగలుగుతున్నారు. శ్రీకాళహస్తిలోని కంపెనీ ప్రాంగణంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, కుట్టు యంత్రాలతో నైపుణ్యాభివృద్ధి కేంద్రం అభివృద్ధి చేయబడి సమీప గ్రామాల నుండి 30 మంది మహిళలు రెగ్యులర్ బ్యాచ్ గా హాజరవుతున్నారు. పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టేందుకు వీలుగా కొత్త కుట్టు యంత్రాలతో మౌలిక సదుపాయాలను కల్పించారు. 2022లో మొదటి బ్యాచ్ నుండి కొంతమంది విజయవంతమైన అభ్యర్థులకు స్వీయ-సాధికారత కోసం కుట్టు మిషన్లు కూడా అందిస్తున్నట్టు తెలిపారు. నైపుణ్యం, సాధికారత, ఆత్మవిశ్వాసం కలిగిన మహిళల బ్యాచ్‌లను రూపొందిస్తూ ఏడాది పొడవునా నిరంతర చొరవగా ఈ శిక్షణకు ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ కార్యక్రమం గురించి శ్రీకాళహస్తి పర్చ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ సురేష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ, "కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీకి ఎలక్ట్రోస్టీల్‌లో సుదీర్ఘ చరిత్ర ఉంది. మేం సాంకేతికత, ఆవిష్కరణల మార్గదర్శక సంస్థగా మాత్రమే కాకుండా, "సంరక్షణ వహించే సాంకేతికత" అనే తన మంత్రాన్ని కొనసాగించే కంపెనీగా మాకంటూ ఒక సముచిత స్థానాన్ని సృష్టించుకున్నాం. మేము మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం, ఇది శ్రీకాళహస్తి చుట్టుపక్కల సంఘాల అభివృద్ధికి సహాయపడుతుందని మేము నమ్ముతున్నాం" అని అన్నారు. ఆరోగ్యం, విద్య, సాధికారత, మౌలిక సదుపాయాల అభివృద్ధి, క్రీడల రంగాలలో క్రియాశీల కార్పొరేట్ సామాజిక బాధ్యత ద్వారా గ్రామ జీవనోపాధిని మెరుగుపరిచే లక్ష్యంతో కంపెనీ అనేక కార్యక్రమాలపై దృష్టి సారించింది.

ప్రతి విద్యార్థిని ఉన్నత విద్యావంతునిగా చేయడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి ప్రతి విద్యార్థిని ఉన్నత స్థాయిలో నిలపడమే లక్ష్యంగా వైకాపా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఆ పార్టీ కొమ్మంగి పంచాయతీ సర్పంచ్ పాంగి లక్ష్మి అన్నారు. ఆ పంచాయతీ పరిధిలోని రౌరింతాడ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి నారాయణరావు, వైకాపా అరకు పార్లమెంట్ కార్యదర్శి పాంగి గణబాబు ఆధ్వర్యంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆమె ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నడి నాడు నేడు పేరిట విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. విద్యాలయాలను సుందరంగా తీర్చిదిద్దడమే గాక, నేడు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ సభ్యురాలు మరియా, చిలకమ్మ, ఈశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పి గోవిందు, సిహెచ్ విద్యా సాగర్, ఎస్ నానిబాబు, ఎం కామేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా 91 యూనివర్శిటీల్లో సీబీఐ సోదాలు

కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ దేశవ్యాప్తంగా 91 యూనివర్శిటీల్లో సోదాలు నిర్వహించింది. నకిలీ విదేశీ వైద్య సర్టిఫికెట్ల కేసులో ఈ సోదాలు చేపట్టింది.

కేంద్రం నిర్వహించే ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ పరీక్షలో 73 మంది ఫెయిలయ్యారు. అయితే, స్టేట్ మెడికల్ కౌన్సిల్ లో నకిలీ రిజిస్ట్రేషన్ నెంబర్లు పొందుపరిచారు. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ ఫిర్యాదు నేపథ్యంలో, ఈ నెల 21న సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. తెలంగాణకు చెందిన ముగ్గురు వ్యక్తులను, ఏపీకి చెందిన ఇద్దరిని ఎఫ్ఐఆర్ లో చేర్చింది.

దర్యాప్తులో భాగంగా, ఈ నెల 23న సీబీఐ విజయవాడలోని ఏపీ మెడికల్ కౌన్సిల్ లోనూ తనిఖీలు జరిపింది. విదేశాల్లో వైద్య విద్య పూర్తిచేసిన విద్యార్థుల వివరాలు సేకరించింది. 2011 నుంచి నమోదైన వివరాలను సీబీఐ సేకరించింది. రిజిస్ట్రర్డ్, కంప్యూటర్లలోని డేటాను స్వాధీనం చేసుకుంది.

స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ రక్షణకై, కార్మిక హక్కులకై ఉధృత పోరాటాలకు సిద్ధం కండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సిఐటియు రాష్ట్ర 16వ మహాసభలు భీమవరంలో 2023 జనవరి 2,3,4వ తేదీల్లో జరుగుతున్నాయి. ఈ మహాసభల సందర్భంగా " 3 కార్మిక చైతన్య యాత్రలు" జరుగుతుంది.ఉత్తరాంధ్ర జాతాకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. నరసింగరావు నాయకత్వం వహిస్తున్నారు. ఆ జాతకు తగరపువలస, డ్కెరీఫారం, ఆరటిసి కాంప్లెక్స్ జిఐయంసి గాంధీ విగ్రహం వద్ద కార్మికులు స్వాగతం పలికారు. డ్కెరీ ఫామ్ నుండి బ్కెక్‌లు, ఆటోలు, కార్లులతో మహా యాత్ర జరిగింది. అనంతరం బహిరంగ సభ జరిగింది.

సిహెచ్. నరసింగరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం "ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నీ ప్రైవేట్ చేస్తాం లేదా మూసేస్తామని" ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గంగవరం, కృష్ణపట్నం పోర్టులను అదానికి అప్పగించింది. రూ. 25 వేల కోట్ల విద్యుత్ జెన్‌కోను ప్రైవేట్‌కు అప్పగించాలని క్యాబినెట్ తీర్మానించింది. ఆంధ్రప్రదేశ్‌ను అదానీ ప్రదేశ్ గా కేంద్ర, రాష్ట్రాలు మారుస్తున్నాయి. ఆంధ్రరాష్ట్రం, విశాఖ అభివృద్ధికి మూలమైన ప్రభుత్వరంగ సంస్థలను స్టీల్ మరియు ప్రభుత్వరంగ రక్షణకై కార్మిక వర్గం పోరాడుతుంది. ఈ పోరాటంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. సర్వసందపలను సృష్టించేది కార్మికవర్గం. దేశాభివృద్ధికి మూలం కార్మికులు చెమటోర్చి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉత్పత్తిని సాధిస్తారు. నిజ వేతనాలు పడిపోతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికశాఖలను, ఏఎఫ్, ఇఎస్.ఐ లాంటి ప్రభుత్వ సంస్థలన్నీ నిర్వీర్యం చేసాయి. యజమానులతో కుమ్మక్కై, కార్మికోద్యమాలను తీవ్రంగా అణచివేయడానికి ప్రయత్నిస్తున్నాయి. సంఘాలు పెట్టకుండా అడ్డుకుంటున్నాయి. జివిఐంతంట పనిచేసినా పర్మినెంట్ కాకుండా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పేరుతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్‌గా మార్చి సమ్మెలు చేయకుండా అడ్డుకోవాలని ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయి. కార్పొరేట్లకు అధిక లాభాల కోసమే ప్రభుత్వాలు "ఈజ్ ఆఫ్ డూయింగ్" అమలు చేస్తున్నాయి. ప్రభుత్వాలు కార్పొరేట్ల పక్షాన పని చేస్తున్నాయి. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి యావత్తు కార్మికవర్గాన్ని పోరాటాలకు సిద్ధం చేయడానికి సిఐటియు రాష్ట్ర మహాసభలో చర్చింపబోతున్నాం.

గత 15 సంవత్సరాల నుండి షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాల జీవోలు మార్చలేదు. కనీస వేతనాల బోర్డును కూడా ప్రభుత్వం నియమించలేదు. వెంటనే కనీసవేతనం నెలకు 26వేల రూ?లు నిర్ణయిస్తూ జీవోలు జారీ చేయాలి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ, ఆశా, మిడ్డేమీల్ , ఏఎన్ తదితర స్కీమ్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వేధింపులకు పూనుకుంటున్నది. వీరందర్నీ కార్మికులుగా గుర్తించి గ్రాట్యూటీతో సహా రిటైర్మెంట్ సౌకర్యాలు కల్పించాలి. బిల్డింగ్ వెల్ఫేర్ బొర్డు ఫండ్ రూ.1,250 కోట్లు కార్మికుల ధనాన్ని రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా లాక్కున్నది. బిల్డింగ్ కార్మికుల డబ్బులు బిల్డింగ్ కార్మికులకే ఖర్చు పెట్టాలి. ముఠా, ఆటో, బిల్డింగ్, తోపుడబండ్లు మొ?లగు అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి. ఆటో, రవాణా కార్మికులపై తప్పుడు కేసులు, జరిమానాలు, వేధింపులు వెంటనే ఆపాలి. క్యాబ్, ఆటో ఆన్‌లైన్ కార్మికులకు కేరళ తరహాలో యాప్ డవలప్‌చేసి 8%లోపు కమీషన్ తీసుకొని నడిపే విధాన ప్రభుత్వం ఆలోచించాలి.

32మంది ప్రాణాత్యాగాలతో "విశాఖ ఉక్కు %--% ఆంధ్రుల హక్కు" అనే పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌కరణకు బిజెపి ప్రభుత్వ పూనుకుంది. స్టీల్‌ప్లాంట్ రక్షణకై సుమారు రెండు సంవత్సరాల నుంచి కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడుతుంది. బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్‌తోపాటు పోర్టు, షిప్‌యార్డ్, బిహెచ్ఇఎల్, రైల్వే, హెచ్‌పిసిఎల్, బిపిసిఎన్ఎల్, ఎల్ఐసి, బ్యాంకులు రక్షణరంగంతో సహా అన్ని పరిశ్రమలను ప్రైవైట్‌పరం చేస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా వున్న వేలాది పోస్టులు భర్తీ చేయటం లేదు. నం?రానికి 2కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నది.

గాంధీవిగ్రహం వద్ద సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షత వహించారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బేబిరాణి సిఐటియు శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి అమ్మన్నాయాయుడు, తేజ, విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.జ్యోతీశ్వరరావు, కె.ఎం. కుమార్‌మంగళం, బి.జగన్, ఆర్.లక్ష్మణమూర్తి, ఎం.సుబ్బారావు, ఆర్ఎస్ఎన్.మూర్తి, ఓ.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి... ప్రభుత్వానికి అండగా ఉండండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగన్మోహన్ రెడ్డి మంజూరు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కసింకోట మండలం తీడ గ్రామంలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ గ్రామంలో నవరత్న పథకాలు మంజూరైన లబ్ధిదారులకు మంత్రి అమర్నాథ్ లబ్ధి పత్రాలను అందజేశారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు సచివాలయ సిబ్బంది సంప్రదించాలని ఆయన సూచించారు. గ్రామంలో సుమారు 20 లక్షల రూపాయలతో స్టేజ్ నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. అలాగే అంగన్వాడి కేంద్రానికి వెళ్లి అక్కడ గర్భిణులకు జరిగిన సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని 18.30 లక్షల రూపాయలతో నాడు నేడు పథకం కింద అభివృద్ధి చేసిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పట్టించుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒకరేనని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్న వారంతా ఆనందంగా ఉన్నారని మంత్రి అమర్నాథ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, జెడ్పీటీసీ దంతులూరి శ్రీధర్ రాజు, కశింకోట వైస్ ఎంపీపీ మీనా-గణేష్,కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, మలసాల కిషోర్,తీడ సర్పంచ్ చికిక సత్యనారాయణ, ఎంపీటీసీ అప్పల నాయుడు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి,గ్రామ సర్పంచ్‌లు ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): మత్స్య రంగానికి ప్రాధాన్యత మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ మంత్రి, కురుపాం శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీ వాణీ అన్నారు. గురువారం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో తోటపల్లి రిజర్వాయర్ వద్ద ఆమె చేతుల మీదుగా చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్య సంపద పెంపొందించడం ద్వారా మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. కోట వాని వలస, మర్కండ పుట్టి, స్వదేశి మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు లబ్ధి పొందుతున్నాయని జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గతంలో మత్స్య రైతు భాగస్వామ్యంతో 40 శాతం సబ్సిడీ ద్వారా రెండు లక్షలు చేప విత్తనాలు విడుదల చేయడం జరిగిందని, ప్రస్తుతం 60 శాతం సబ్సిడీ ద్వారా 3 లక్షల చేప పిల్లల విత్తనాలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మంచెర్ల బాబూజి నాయుడు, గరుగుబిల్లి మండలం పరిషత్ అధ్యక్షులు పురిటి రామారావు, జిల్లా మత్స్యశాఖ వైస్ ప్రెసిడెంట్ దాసరి లక్ష్మణరావు, ఎఫ్ డి ఓ టి.నాగమణి, సర్పంచ్ కన్నబాబు, కోటవాని వలస, మర్కండ పుట్టి సంఘ అధ్యక్షులు ఈదల తిరుపతి, మరుముల్ల శ్రీనివాసరావు, గ్రామ మత్స్య సహాయకులు శ్రీకాంత్ ,ప్రదీప్, శ్రీనివాస్, తదితరులు, పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర కీలకం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సామాజిక శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని సౌత్ డివిజన్ ఏసిపి త్రినాథరావు అన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బంగారు అశోక్ అధ్వర్యంలో అసోసియేషన్ 2023 నూతన డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిపి త్రినాథరావు పాల్గొని ఆయన చేతుల మీదగా డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజ శ్రేయ ధ్యేయంగా జర్నలిస్టులు అందిస్తున్న సేవలను కొనియాడారు. అసోసియేషన్ తరపున చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలో తనను కూడా భాగస్వాములు చేస్తే సంతోషంగా ఉంటుందన్నారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు బంగారు అశోక్ మాట్లాడుతూ ప్రతి జర్నలిస్ట్ ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండాలనేది

అసోసియేషన్ ముఖ్య ఉద్దేశమన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించి సుమారు 6 ఏళ్ళు అవుతొందన్నారు. ఈ ఆరేళ్లలో అసోసియేషన్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని,ప్రతిభ గల బీద విద్యార్థులకు అందిస్తూ సమాజ సేవలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నామని అన్నారు. జర్నలిస్టులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే అసోసియేషన్ తరపున ఆర్థికంగా సహాయ సహకారాలు అందించి అండగా నిలబడడం జరుగుతోందని చెప్పారు. సభ్యుల సహాయ సహకారాలతో అసోసియేషన్ ను మరింత బలోపేతం చేయడానికి అలాగే అసోసియేషన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం సౌత్ జోన్ ఏసిపి త్రినాథరావు,88వ వార్డు వైసీపీ అధ్యక్షులు గంగా మహేష్ చేతుల మీదుగా సభ్యులకు డైరీ , స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కాళ్ళ సూర్య ప్రకాష్(కిరణ్),కోశాధికారి అశోక్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు శిరీష తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

విజయనగరం: సొంత ఇళ్లు కట్టుకోవాలన్న పేదల కలలను తమ ప్రభుత్వం నెరవేరుస్తాందని, రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. కులమతవర్గ విచక్షణ లేకుండా, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీఒక్కరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. విజయనగరం మండలం సారిక వద్ద రూపొందించిన గృహనిర్మాణ లే అవుట్‌లో, సుమారు 3,600 మందికి పండగ వాతావరణంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేసి, పేద కుటుంబాల్లో సంతోషాన్ని నింపారు.

ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకొని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేరుస్తున్నారని చెప్పారు. దీనిలో భాగంగానే ముఖ్యమంత్రి ఆదేశం మేరకు రెండో విడత ఇళ్ల పట్టాల పంపిణీని ప్రారంభించామని అన్నారు. ఎటువంటి వివక్షత లేకుండా, నిజాయతీగా, పారదర్శకంగా పరిపాలన అందిస్తూ, అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, ఇతర సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని చెప్పారు. ప్రజోపయోగం కోసమే రాజకీయాలు చేయడం తమకు మొదటి నుంచి అలవాటని, నిస్వార్థంగా సేవలను అందిస్తున్నామని అన్నారు. అందుచేత్తే ఒక సామాన్య కార్యకర్త నుంచి, ప్రజల ఆదరాభిమానంతో తాను ఈ స్థాయికి చేరుకున్నానని అన్నారు. 2014 ఎన్నికలకు ముందు ఎన్నో హామీలను ఇచ్చిన చంద్రబాబునాయుడు, తీరా అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేశారని చెప్పారు. ప్రజల ఆలోచనల్లో మార్పు వచ్చిందని, చేసిన అభివృద్ధే కొలమానం తప్ప, గతంలో లాగ కళ్లబొల్లి కబుర్లు చెబితే నమ్మే రోజులు పోయాయని కోలగట్ల స్పష్టం చేశారు.

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ, దేశంలో మరెక్కడా లేని విధంగా, మన రాష్ట్రంలో 30 లక్షలకు పైగా ఇళ్ల స్థలాలను, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిందని చెప్పారు. రాష్ట్రంలో అతిపెద్ద లేఅవుట్‌లో ఒకదాన్ని గుంకలాంలో రూపొందించి, ముఖ్యమంత్రి చేతులమీదుగా పట్టాలను పంపిణీ చేశామన్నారు. సారికవద్ద సుమారు 120 ఎకరాల్లో, 4 వేల ప్లాట్లతో మరో లేఅవుట్‌ను రూపొందించామని చెప్పారు. ఒక్కో పేద కుటుంబానికి సుమారు రూ.6లక్షల విలువైన స్థలాన్ని ఉచితంగా ఇవ్వడంతోపాటు, వారు ఇళ్లు కట్టుకోడానికి రూ.లక్షా, 80వేల ఆర్థిక సాయాన్ని,

ఉచితంగా ఇసుకను కూడా అందించడం జరుగుతోందని చెప్పారు. లేఅవుటల్లో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని జెసి కోరారు.

సభకు అధ్యక్షతన వహించిన ఎంపిపి మామిడి అప్పలనాయుడు, విజయనగరం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, పలువురు కార్పొరేటర్లు మాట్లాడారు. ఇళ్ల స్థలం కోసం గానీ, ఇంటి నిర్మాణం కోసం గానీ, ఎవరికీ ఒక్క పైసా కూడా లంచం ఇవ్వలేదని, ఇకముందు కూడా ఇవ్వబోమని, ఇష్టదైవం సాక్షిగా లబ్ధిదారులచేత కోలగట్ల ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, డిప్యూటీ మేయర్ జనరపు రేవతీదేవి, జెడ్‌పిటిసి కెల్ల శ్రీనివాసరావు, హౌసింగ్ పిడి ఎస్‌వి రమణమూర్తి, మండల ప్రత్యేకాధికారి అరుణకుమారి, తాశీల్దార్ సిహెచ్ బంగారెజ్జా, ఎంపిడిఓ జి.వెంకటరావు, ఇతర మండల స్థాయి అధికారులు, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోలీ ప్రపంచానికి దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మారుతున్న కాలానికి అనుగుణంగా, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రాష్ట్ర విద్యాభివృద్ధి ని తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని 82వ వార్డ్ కార్పొరేటర్ మందపాటి సునీత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు పేర్కొన్నారు. అనకాపల్లి జివిఎంసి 82 వ వార్డు గాంధీనగర్ అంజయ్య కాలనీ జీవీఎం ఉన్నత పాఠశాలలో గురువారం వారు 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమంతో రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు సుందరం గా తీర్చిదిద్దారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, పోషకాహారం, విద్యాసామాగ్రిని అందజేస్తున్నారన్నారు. సీబీఎస్ఈ విద్యాబోధనతో పాటు విద్యార్థులందరికీ ఉపయోగపడే విధంగా బైజ్యూస్ కంటెంట్ తో ట్యాబులు అందజేస్తున్నార న్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ట్యాబుల పంపిణీ కార్యక్రమాన్ని అనకాపల్లిలో మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రారంభించారని వివరించారు. పిటిన్నిటినీ సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నస్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. యువజన విభాగం అధ్యక్షులు జాజులు రమేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నేతృత్వం రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు రవీంద్రనాథ్ ఆకుల సంతోష్ నంబర్ లక్ష్మి సతీష్, విశ్రాంత ఇంజనీరింగ్ అధికారి శేషగిరిరావు, రాంప్రసాద్ హాస్టల్ వార్డెన్ పీకేవి నారాయణరావు, సిహెచ్ వెంకటరమణ, మెలిపాక దుర్గ, దొంక సత్యబాబు, పేలూరు కళ్యాణ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488